# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



విలేకర్లు కావలెను

దిన పత్రిక & చానల్‌లో తెలంగాణ రాష్ట్రంలో
అన్ని జిల్లాలకు స్టాప్ రిపోర్టర్లు మరియు అన్ని
నియోజకవర్గలలో,మండలలో రిపోర్టర్లు కావలెను.
ఆసక్తి కలిగిన యువతి యువకులకు అవకాశం కలదు.
సంప్రదించండి 9948686969



తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంపుటి :2 సంచిక : 271 (కాంప్లిమెంటరీ కాపీ) 04-7 - 2024 పేజీలు : 12

Digital Edition


## కవితకు జ్యుడీషియల్ కస్టడీ మళ్లీ పొడిగింపు..



ప్రజా గొంతుక న్యూస్ డెస్క్::

మద్యం కుంభకోణం కేసులో నిందితురాలిగా ఉన్న బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితకు మరో షాక్ తగిలింది. కవిత జ్యుడీషియల్ కస్టడీని జులై 25 వరకు కోర్టు పొడిగించింది. నేటితో కవిత జ్యుడీషియల్ కస్టడీ ముగియగా.. జైలు అధికారులు కవితను వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కోర్టు ముందు హాజరుపరిచారు. తదుపరి విచారణను రౌజ్ అవెన్యూ కోర్టు జూలై 25కి వాయిదా వేసింది. 24 రోజుల తరువాత కవితను అధికారులు మళ్లీ కోర్టుకు ముందుకు హాజరు పరచనున్నారు. అయితే ఇవాళ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వాదనలు విన్న కోర్టు కవితకు జూలై 25వరకు జ్యుడీషియల్ కస్టడీని పొడిగించింది.

## కాంగ్రెస్ పార్టీ చెప్పిన డిక్లరేషన్ ఏమైంది

మెదక్ ఎంపీ రఘునందన్‌రావు
ప్రజా గొంతుక న్యూస్ డెస్క్



హైదరాబాద్: అధికారంలోకి వచ్చి ఏడు నెలలు పూర్తవుతున్నా కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదని మెదక్ ఎంపీ రఘునందన్‌రావు విమర్శించారు. భాజపా రాష్ట్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. "కాంగ్రెస్ నేతలు కమిషన్లు వేస్తూ కాలయాపన చేస్తున్నారు. వరంగల్ రైతు డిక్లరేషన్‌లో ఇచ్చిన కాంగ్రెస్ హామీల అమలు ఏమైంది? డిసెంబర్ 9న రెండు లక్షల రుణ మాఫీ చేస్తామని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ నేతలకు మ్యానిఫెస్టో మీద కూడా గౌరవం లేదు. తొలుత రుణమాఫీ అన్నారు. తొమ్మిది నెలలు కావొస్తున్నా రుణమాఫీ ఊసే లేదు. అభయహస్తం మ్యానిఫెస్టోలో వరి ధాన్యానికి రూ.2683 రూపాయల మద్దతు ధర ఇస్తామని చెప్పిన హామీ ఏమైంది? డిసెంబర్ 9న రుణమాఫీ ఎందుకు చేయలేదు? ఇందిరమ్మ రైతు భరోసా ఎక్కడ? వడ్డీ లేని రుణం ఇస్తామన్నారు.. ఏమైంది?

పంద్రాగస్టు కల్లా రుణమాఫీ చేస్తామని భువనగిరిలో లక్ష్మీ నరసింహస్వామి, మెదక్‌లో ఏడుపాయల దుర్గమ్మ మీద సీఎం రేవంత్ రెడ్డి ఒట్లు వేశారు. రైతుల కష్టాలను పట్టించుకోకుండా కాంగ్రెస్ పాలకులు టైం పాస్ చేస్తున్నారు. రేవంత్ రెడ్డి అడుగులు తడబడుతున్నాయి. రైతుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి. అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం అయ్యేనాటికి మరో 15 మంది ఎమ్మెల్యేలను కాపాడుకోలేని పరిస్థితి భారాసలో నెలకొంది. మరో 15 నెలల్లో భారాస పార్టీ ఉంటుందా? అనే అనుమానం వస్తోంది. ఐదు రోజులు దిల్లీలో ఉన్న రేవంత్ రెడ్డి రాజకీయాలు తప్ప అభివృద్ధి కోసం ఆలోచించ లేదు" అని రఘునందన్‌రావు వ్యాఖ్యానించారు.

## పీసీసీ అధ్యక్షుడి నియామకం తాత్కాలికంగా వాయిదా?

ప్రజా గొంతుక న్యూస్ డెస్క్::




తెలంగాణ నూతన పీసీసీ అధ్యక్షుడి నియామకం తాత్కాలికంగా వాయిదా పడింది. కాంగ్రెస్ నేతల మధ్య ఏకాభిప్రాయం కుదరకపోడంతో ఎంపిక ప్రక్రియను ఏఐసీసీ వాయిదా వేసినట్టు తెలుస్తోంది. ఈ విషయమై వారం రోజుల్లో మరోసారి చర్చించాలని పార్టీ పెద్దలు నిర్ణయించారు. కాంగ్రెస్ అగ్రనేతల పరస్పర అంగీకారం అనంతరం పీసీసీ అధ్యక్షుడిని నియమించే అవకాశం ఉన్నట్లు సమాచారం. పీసీసీ పదవి కోసం ఎమ్మెల్సీ మహేశ్ కుమార్‌గౌడ్, మాజీ ఎంపీ మధుయాష్కీ గౌడ్, ఎంపీలు బలరాంనాయక్, సురేశ్ షెట్కర్, ఏఐసీసీ కార్యదర్శి సంపత్‌కుమార్‌లు తీవ్రంగా ప్రయత్నిస్తున్నట్లు సమాచారం. ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క, మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, సీతక్కలు సైతం అధ్యక్ష పదవిని అడుగుతున్నట్లు ప్రచారం జరుగుతోంది. పీసీసీ అధ్యక్షుడి నియామకం తర్వాతే మంత్రివర్గ విస్తరణ ఉండొచ్చని కాంగ్రెస్ వర్గాలు చెబుతున్నాయి.

## ఏసీబీ గాలానికి చిక్కిన అవినీతి తిమింగలం

ప్రజా గొంతుక న్యూస్ డెస్క్::



ఓ రైతు నుండి 8000
రూపాయలు లంచం తీసుకుంటూ వనపర్తి జిల్లా గోపాల్ పేట తహశీల్దార్ శ్రీనివాసులు ఏసీబీ అధికారులకు బుధవారం పట్టుబడ్డాడు.మహబూబ్ నగర్ ఏసీబీ డి.ఎస్.పీ కృష్ణ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని పలకపాటు గ్రామం జింకల మిట్ట తండాకు చెందిన ముడావత్ పాండు నాయక్ అనేవ్యక్తి తనకున్న వ్యవసాయ పొలంలో కోళ్ల ఫారం షెడ్ నిర్మాణం చేశాడు. ఆ స్థలాన్ని నాన్ అగ్రికల్చర్ గా మార్చేందుకు ఈనెల 21వ తేదీన చాలన్ చెల్లించాడు. ఈనెల 22వ తేదీన పాండు నాయక్, అతని భార్య సౌందర్య కలిసి తహశీల్దారు వద్దకు వెళ్లి నిర్మించిన పౌల్ట్రీ ఫామ్ కు నాలా పర్మిషన్ ఇవ్వాలని అడగగా.. తహశీల్దార్ 15వేల రూపాయలు ఇవ్వాలి అని డిమాండ్ చేశాడు. పాండు నాయక్ తాము అంతా ఇచ్చుకోలేమని తగ్గించాలని కోరగా పదివేల ఒప్పందం కుదుర్చుకున్నారు. ఈనెల 23వ తేదీన మరోసారి వచ్చి సార్ అన్ని పైసలు కూడా ఇవ్వలేము అనగా చివరగా ఎనిమిది వేల రూపాయలు ఇస్తే నాలా పర్మిషన్ ఇస్తామని చెప్పడంతో పాండు నాయక్ ఇంటికి వెళ్లి అవినీతి నిరోధక శాఖ అధికారులకు సంబంధించిన వీడియోలను చూసి.. మహబూబ్ నగర్ డీఎస్పీ కృష్ణ గౌడ్ కు సమాచారం ఇచ్చి అతనిని స్వయంగా కలిశారు. ఇందులో భాగంగా కృష్ణ గౌడ్ తో పాటు మహబూబ్ నగర్, నల్గొండ జిల్లాకు చెందిన నలుగురు సీఐలు, పదిమంది ఇతర సిబ్బందితో కలిసి రైతు పాండు నాయక్ కు ఎనిమిది వేల రూపాయలను ఇచ్చే విధంగా పథకం రూపొందించి అమలు చేశారు. డబ్బులు ఇచ్చి బయటకు వచ్చిన రైతు విషయాన్ని అధికారులకు తెలపడంతో వారు లోపలికి వెళ్లి తహశీల్దార్ ను అదుపులోకి తీసుకొని, 8000 రూపాయలు స్వాధీనపరచుకొని కేసునమోదు చేశారు.

## రైతు ప్రభాకర్ ఆత్మహత్య ఘటనపై స్పందించిన సీఎం రేవంత్ రెడ్డి

ప్రజా గొంతుక న్యూస్ డెస్క్::



ఖమ్మం జిల్లాకు చెందిన రైతు ప్రభాకర్ ఆత్మహత్య ఘటనపై సీఎం రేవంత్ రెడ్డి స్పందించారు. ఈ మేరకు అధికారులకు ఆయన కీలక ఆదేశాలు జారీ చేశారు.రైతు ప్రభాకర్ ఆత్మహత్య ఘటనపై సమగ్ర విచారణ జరపాలని ఆదేశించారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇప్పటికే ప్రభాకర్ మృతిపై పలువురు మంత్రులు స్పందించి.. విచారణ వేగవంతం చేయాలని ఆదేశించగా..

తాజాగా సీఎం రేవంత్ రెడ్డి సైతం రెస్పాండ్ కావడంతో ప్రభాకర్ సూసైడ్ ఇష్యూను పోలీసులు సీరియస్‌గా తీసుకుని దర్యాప్తు ముమ్మరం చేశారు. కాగా, ఖమ్మం జిల్లా చింతకాని మండలం పొద్దటూరుకు చెందిన ప్రభాకర్ అనే రైతు తన భూమిని కొందరు కబ్జా చేశారని.. పోలీసులకు, అధికారులకు ఫిర్యాదు చేసిన ఎవరూ పట్టించుకోవడం లేదంటూ ఆవేదనతో సెల్ఫీ వీడియో తీసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ వీడియో సోషల్ మీడియలో వైరల్ కావడంతో ప్రభుత్వంపై బీఆర్ఎస్ నేతలు భగ్గుమంటున్నారు. దీంతో రంగంలోనే దిగిన ప్రభుత్వం ప్రభాకర్ సూసైడ్‌పై సమగ్ర దర్యాప్తునకు ఆదేశించింది.

## గాలి వానలకు కూలిన బ్రిడ్జిశా.!!

%ప్రజా గొంతుక న్యూస్ డెస్క్::



ముత్తారం మండలం ఓడేడ్ వద్ద జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలం గర్మిళ్లపల్లి గ్రామాల మధ్య మానేరువాగుపై గిడ్డర్లు మరోసారి కూలాయి.

దాదాపు తొమ్మిదేళ్లుగా నత్తనడకన సాగుతున్న వంతెన నిర్మాణంలో నాణ్యతలోపం మరోసారి వెల్లడైంది. మంగళవారం సాయంత్రం భారీగా వీచిన గాలులకు గర్మిళ్లపల్లి వైపు వంతెన 17, 18 నంబరు పిల్లర్లపై ఐదు గడ్డర్లు పెద్ద శబ్దంతో కింద పడ్డాయని స్థానికులు తెలిపారు.

గాలి దుమారం రావడంతోనే గడ్డర్లు కూలిపోయినట్లు ప్రాథమికంగా తెలుస్తోందని పెద్దపల్లి జిల్లా %=ఒదీ% ఇన్ఛార్జి అధికారి, ఈఈ నర్సింహాచారి పేర్కొన్నారు. అధికారులను క్షేత్రస్థాయికి పంపి ఘటనకు గల కారణాలు తెలుసుకుంటున్నామని చెప్పారు.

2016 ఆగస్టులో సుమారు రూ.49 కోట్ల అంచనా వ్యయంతో వంతెన పనులు ప్రారంభించారు. నిర్మాణ సమయంలో పలుమార్లు వచ్చిన వరదలకు సామగ్రి దెబ్బతినడం, గుత్తేదారులు మారడంతో పనులు ఆలస్యమయ్యాయి.

## బీఆర్ఎస్ కు మరో షాక్.. కాంగ్రెస్లోకి కేకే..

కాంగ్రెస్ కండువా కప్పుకోనున్న
కే.కేశవరావు..
ప్రజా గొంతుక న్యూస్/ హైదరాబాద్



బీఆర్ఎస్ రాజ్యసభ ఎంపీ కే.కేశవరావు కాంగ్రెస్ పార్టీలో చేరనున్నారు. రేంత్ రెడ్డితో కలిసి ఢిల్లీ వెళ్లిన ఆయన .. మల్లిఖార్జున్ ఖర్గే సమక్షంలో పార్టీలో చేరుతారు. అంతకు ముందే ఆయన రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేసే అవకాశం ఉంది. ప్రస్తుతం బీఆర్ఎస్ నుంచి రాజ్యసభ సభ్యుడిగా ఉన్న కేకే పార్టీ మారితే అనర్హత వేటు పడుతుం ది. అందుకే రాజీనామా చేయాలనుకుంటున్నా రు. 2020లో బీఆర్ఎస్ నుంచి ఆయన రాజ్యస భకు ఎన్నికయ్యారు.

## ఘనంగా యువ నాయకుడి జన్మదిన వేడుక

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి నక్కల లింగారెడ్డి అనుముల మండలం ( హాలియా మున్సిపాలిటీ )



నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజకవర్గం అనుముల మండలం ( హాలియా మున్సిపాలిటీ ) లో అశోక్ వెంచర్ నందు.నాగార్జునసాగర్ నియోజకవర్గంతిరుమలగిరి (సాగర్) మండలం, గర్కనేట్ తండా చెందిన,ఎమ్మెల్సీ యం.సి.కె.ఆర్ ప్రియ శిష్యుడు,యం.సి.కె.ఆర్ యువ సేన నాయకులు బోడ్డుపల్లి రవీంద్ర చారి జన్మదిన వేడుక ను నల్లగొండ జిల్లా ఎమ్మెల్సీ యం.సి కోటిరెడ్డి సమక్షం లో జన్మదిన వేడుక ఘనంగా జరిగింది ఎమ్మెల్సీ ఎం సి కోటిరెడ్డి రవీంద్ర చారి తో కలిసి బర్త్డే కేకును కట్ చేసి, రవీంద్ర చారి కి బర్త్ డే శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం రవీంద్ర చారి,ని ఎమ్మెల్సీ ఆశీర్వదించారు. అదేవిధంగా రవీంద్ర చారి కంటే ముందు రోజు బర్త్డే జరుపుకున్న గడ్డమీది నాగార్జునను కలిసి బర్త్డే శుభాకాంక్షలు తెలియజేశారు ఈ వేడుక లో వెంచర్ అశోక్,షరీఫ్ ,సి.కె యూత్ అధ్యక్షులు బండి రమేష్,యువకులు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి మండల మున్సిపల్ శాఖల ఆద్వర్యంలో క్లీన్ అండ్ గ్రీన్

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్



డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ పక్షోత్సవములలో భాగంగా బుదవారం భారతీయ జనతా పార్టీ చౌటుప్పల మున్సిపల్ మరియు మండల శాఖ అధ్యక్షులు కంచర్ల గోవర్ధన్ రెడ్డి, చినుకని మల్లేష్ యాదవ్ ఆధ్వర్యంలో స్థానిక బస్ స్టేషన్ పరిసర ప్రాంతాలలో మరియు సర్వీస్ రోడ్డులో ""క్లీన్ అండ్ గ్రీన్"" కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో యాదాద్రి జిల్లా ఉపాధ్యక్షులు రమణ గోని శంకర్, మునుగోడు అసెంబ్లీ కన్వీనర్ దూడల భిక్షం గౌడ్, స్థానిక కౌన్సిలర్ పోలోజు శ్రీధర్ బాబు, కార్యక్రమ జిల్లా ప్రతినిధి కొప్పుల యాదిరెడ్డి, ముత్యాల భూపాలరెడ్డి, పాలకొర్ల జంగయ్య గౌడ్, దాసోజు బిక్షమాచారి, ఆలే చిరంజీవి, ఉబ్బు బుచ్చయ్య, కాసుల వెంకటేశం, గోశిక పురుషోత్తం, బడుగు కృష్ణ, కట్ట కృష్ణ, కడగంచి శ్రీనివాస్, బుద్దా సురేష్, నల్ల శివప్రసాద్, కానుగు కొండల్, బొలెమోని శ్రీశైలం, వర గంటి భాను ప్రకాష్, గోశిక నరహరి, బడుగు ధనుంజయ, తదితరులు పాల్గొనడం జరిగినది.

## ఎంపీటీసీలకు ఘనంగా ఆత్మీయ వీడ్కోలు సన్మాన మహోత్సవం



ప్రజా గొంతుక న్యూస్/ జమ్మికుంట టౌన్

జమ్మికుంట మండలకేంద్రంలోని ఎంపీడీవో ఆఫీసు సమావేశ మందిరంలో మండల పరిధిలోని ఎంపీటీసీలకు ఆత్మీయ వీడ్కోలు సన్మాన మహోత్సవం బుధవారం ఘనంగా నిర్వహించారు. ఎంపీపీ దొడ్డే మమత ప్రసాద్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో వైస్ ఎంపీపీ తిరుపతిరావు,ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కళ్లపల్లి రాజేశ్వరరావు పాల్గొని ప్రసంగించారు.ప్రజాస్వామ్యంలో ప్రజలకు సేవ చేయడమే ముఖ్య ఉద్దేశంగా ఉంటుందని చెప్పారు. ఐదేళ్ల కాలంలో మండల పరిధిలోని ప్రజాప్రతినిధుల సహకారంతో అభివృద్ధి చేసినట్టు వెల్లడించారు. ప్రజా ప్రతినిధులు బాధ్యతతో వ్యవహరించినట్టు పేర్కొన్నారు. సమావేశంలో ఎంపీపీ దొడ్డే మమత మాట్లాడుతూ ఈ ఐదేండ్ల కాలంలో సభ్యుల సహకారంతో సేవలు అందించినట్టు పేర్కొన్నారు. తనకు సహకరించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు చెప్పారు. 100 కోట్ల రూర్బన్ నిధులతో మండల పరిధిలో అభివృద్ధి పనులు చేసినట్టు వివరించారు.ఎలాంటి అవినీతి లేకుండా పారదర్శకంగా 'దళిత బంధు' నిధులను లబ్ధిదారులకు అందేలా పనిచేసినట్టు స్పష్టం చేశారు. తనను చిన్న వయసులోనే ఎంపీపీ చేసిన మున్సిపల్ చైర్మన్ రాజేశ్వరరావు,మండల పరిధిలోని ఎంపీటీసీలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.తనకు రాజకీయం అంటే ఏంటో తెలియనప్పటికీ అందరి సహకారంతో ఐదేళ్లపాటు ఎంపీపీగా సేవలందించినట్టు వెల్లడించారు.పాత్రికేయులు ప్రజా ప్రతినిధులు అందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు వెల్లడించారు.అనంతరం ప్రజా ప్రతినిధులు అందరినీ శాలువాలతో ఘనంగా సత్కరించారు.

## వృద్ధ దంపతులపై వీధి కుక్కల దాడి.

ప్రజా గొంతుక న్యూస్/ జమ్మికుంట టౌన్



కుక్కల దాడిలో వృద్ధ దంపతులకు తీవ్ర గాయాలు..

బుధవారం రోజున ఉదయం సుమారు నాలుగు గంటల ప్రాంతంలో కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలం నాగారం గ్రామానికి చెందిన రామ్ కనకమ్మ. 75 సంవత్సరాలు రామ్ బోషయ్య 80 సంవత్సరాలు గల వృద్ధ దంపతులు నాగారం గ్రామంలో నివసిస్తున్నారు. గత కొంతకాలంగా రామ్ కనకమ్మ. అనారోగ్యం పాలై మంచానికె. పరిమితమయింది ఇట్టి క్రమంలో బుధవారం ఉదయం. ఇంట్లో పడుకొని ఉన్న వృద్ధ దంపతుల మీద వీధి కుక్కలు ఒకసారిగా దాడి చేశాయి ఈ దాడిలో రామ్ కనకమ్మ కాలుకు పెద్ద గాయాలయ్యాయి ఉదయం విషయం తెలుసుకున్న గ్రామస్తులు జమ్మికుంట 108 అంబులెన్స్ సర్వీస్ కు సమాచారం అందించడంతో హుటాహుటిన 108 అంబులెన్స్ సర్వీస్ నాగారం గ్రామానికి చేరుకొని. ప్రధమ చికిత్స చేసిన అనంతరం వృద్ధ దంపతులను హుజరాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు...

## రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు



ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్

యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల పట్టణ కేంద్రంలోని 13వ వార్డులో గట్టు శ్రీరాములు ఫంక్షన్ హాల్లో ఆయాన్ష్ భార్గవ్ సేవా ట్రస్టు వారు ఏర్పాటు చేసినటువంటి రక్తదాన శిబిరాన్ని మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు ప్రారంభించడం జరిగినది. రక్తం దానం చేయడం అంటే ప్రాణం దానం చేసినట్లు అని చైర్మన్ అన్నారు.అన్ని దానాల కంటే రక్తదానం చేయడం అంటే ఒకరికి ప్రాణం పోయడం లాంటిదనీ అన్నారు.ప్రాణంతో ఏది వెలకట్టలేము రక్తాన్ని దానం చేసి ఇతరులకు సహాయపడండి అని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఉబ్బు వెంకటయ్య,కౌన్సిలర్ బండమీది మల్లేష్, ఆయన్ష్ భార్గవ్ సేవా ట్రస్ట్ వ్యవస్థాపకులు బోదుల మురళి, గౌరవ సలహాదారులు ఎండి రిజ్వాన్, మీడియా మిత్రులు కాకి సుందర్ తదితరులు పాల్గొన్నారు

## మండల పరిషత్ నిధుల తో దోబి ఘాట్



ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్

యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ మండల,నేలపట్ల గ్రామంలో మండల పరిషత్తు 2 లక్ష రూపాయల నిధులతో నేలపట్ల గ్రామంలోని రజకులకు ధోబి ఘాట్ మండల పరిషత్ అధ్యక్షులు తాడూరు వెంకటరెడ్డి జెడ్పిటిసి చిలుకూరి ప్రభాకర్ రెడ్డి,స్థానిక ఎంపీటీసీ తడక పారిజాత మోహన్ లచేత ప్రారంభించడంజరిగింది. గ్రామపంచాయతీ కార్యదర్శి బ్రాహ్మణి పాల్గొన్నారు. గ్రామంలోని రజకులకు వృత్తిపరంగా వారికి సకల సదుపాయాలతో బోరు మోటర్ అందుకు సంబంధించినటు వంటి నీరు నిలువ చేసుకోవడానికి పెద్ద హౌస్ నిర్మించడం జరిగింది.గ్రామ రజక సంఘం పెద్దలు చిన్నలు అందరు పెద్ద ఎత్తున పాల్గొని సంతోషం వ్యక్తం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ గుండు మల్లయ్య మాజీ ఉపసర్పంచ్ పాలమాకుల యాదయ్య కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ఇంద్రసేనారెడ్డి గ్రామ రజక సంఘం అధ్యక్షులు పాలమాకుల నర్సింగ్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాలమాకు నరసింహ గంగాపురం నాగేష్ సిపిఎం పార్టీ గ్రామ శాఖ సహాయ కార్యదర్శి యనమల సంజీవ బుట్టి కృష్ణ నిమ్మల నరసింహ భావండ్లపల్లి స్వామి మరియు గ్రామ పెద్దలు పాలమాకుల పెంటయ్య పాలమాకుల జంగయ్య పాలమాకుల శంకర్ మాజీ వార్డు మెంబర్లు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## 50 కోట్లు విలువచ్చేసే ప్రభుత్వ భూమిని అక్రమ డాక్యూమెంట్ కబ్జాదారుల నుండి కాపాడండి కలేక్టర్ కార్యాలయ%శీ% ముందు ధర్నా బీరంగూడ గ్రామ ప్రజలు

ప్రజా గొంతుక ప్రతినిధి వినోద్ కుమార్ జులై 03





అమీన్ పూర్ మున్సిపల్ బీరంగూడ లో 993 సర్వే నెంబర్ ప్రభుత్వ భూమిలో అక్రమ దస్తావేజు లతో 842.844 సర్వే నెంబర్ వేసుకొని తప్పుడు దస్తావేజు లతో 5000 వేల గజాలు సుమారు 50 కోట్లు విలువ చేసే ప్రభుత్వ భూమిని కాపాడాలని బీరంగూడ గ్రామ పెద్దలు అడెల్లి రవీందర్ కొకలా శ్రీనివాస్ నందరం రమేష్ గౌడ్ ఇంద్రేషం ప్రకాష్ ఏడ్ల మల్లేష్ మకాం మల్లేష్ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ముందు బీరంగూడ గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించి కలెక్టర్ కు మెమోరాండం సమర్పించారు ఈసందర్బంగా బీరంగూడ గ్రామ పెద్దలు మాట్లాడుతూ తప్పుడు డాక్యూమెంట్ల తో కోట్ల రూపాయలు విలువ జేసే ప్రభుత్వ భూములు కబ్జా చేస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని కఠినంగా శిక్షించాలని తక్షణమే అక్రమంగా నిర్మించి ప్రహరీ గోడను తొలగించాలని డిమాడ్ చేశారు 842 844 సర్వే నెంబర్ తో ప్రభుత్వ భూముల్లో రేజిస్టర్ చేస్తున్న వారిపై మరియు సబ్ రీజిస్టర్ పై చర్యలు తీసుకొని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారుఈ కార్యక్రమం లో గ్రామ పెద్దలు అదేల్లి రవీందర్ నందరం రమేష్ గౌడ్ కొకలా శ్రీనివాస్ ఇంద్రేషం ప్రకాష్ ఏడ్ల రాజమల్లేష్ మకాం మల్లేష్ చిన్న వీరేశం శంకర్ బంటు రమేష్ బంటు ప్రవీణ్ పెద్ద వీరేశం బంటు శివ జ్ఞానేశ్వర్ నవీన్ మొదలగు వారు పాల్గొన్నారు

## ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు ఏమయ్యాయి



ప్రభుత్వాన్ని ప్రశ్నించిన ఉద్యమకారుడు
సంగిశెట్టి క్రిస్టఫర్
చౌటుప్పల్ జూలై 3 ప్రజా గొంతుక ప్రతినిధి

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలలో తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు ఏమయ్యాయని ఉద్యమకారుల ఫోరం ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షులు సంగిశెట్టి క్రిస్టఫర్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు బుధవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. గత ప్రభుత్వ ఉద్యమకారులను గుర్తించలేదని గత ప్రభుత్వాన్ని. ఉద్యమకారులు ఇంటికి పంపారని మరి కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉద్యమకారులకు ఇచ్చిన హామీ 25 వేల రూపాయల పెన్షన్ 250 గజాల ఇంటి స్థలం. మిగతా రాయితీలు కల్పించి అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు ఇప్పటికీ అనేకమంది ఉద్యమకారులు ఆరోగ్యపరంగా ఆర్థికపరంగా నష్టపోయి కొంతమంది చనిపోయారని మరి కొంతమంది రోడ్డున పడ్డారని వారిని ఆదుకోవడానికి. వెంటనే మీరిచ్చిన హామీలు నెరవేర్చాలని ఆయన అన్నారు ఉద్యమకారులు అంటే త్యాగాలు చేసిన గొప్ప యోధులని తెలంగాణ రాష్ట్ర ని తెచ్చిన ఉద్యమ యోధులని అలాంటి ఉద్యమ యోధులను మరిచితే చరిత్ర క్షమించదని ఆయన అన్నారు

## డా, వెంకటరమణ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి పలు మండలాలలో పర్యటన



ప్రజా గొంతుక నెక్కొండ ప్రతినిధి

వరంగల్ జిల్లా నెక్కొండ మండలం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి వరంగల్ కే వెంకటరమణ నేడు గవిచర్ల తోపనపల్లి పెద్ద కొరుపోలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు నెక్కొండ మరియు చెన్నారావుపేట లో విస్తృతంగా పర్యటించి వైద్య ఆరోగ్యశాఖ ప్రజలకు అందించవలసిన సేవల గురించి తెలుపుతూ వర్షాకాలంలో సాధారణంగా అంటూ వ్యాధులు మలేరియా ఫైలేరియా డెంగ్యూ చికెన్ గున్యా రక్త విరోచనాలు నీళ్ల విరోచనాలు హెపటైటిస్ బి మొదలగు వ్యాధులు వ్యాపించే ప్రమాదం ఉన్నందున ఇంటింటి సర్వే చేసి జాగ్రత్తలను ముందుగానే గుర్తించి వ్యాధులు నిర్ధారించి తగిన చికిత్సలు అందించాలని సూచించారు గర్భిణీ స్త్రీలకు అందించవలసిన సేవలను క్రమము తప్పకుండా అందించాలని తెలిపినారు ప్రతి గర్భిణీ స్త్రీని ప్రభుత్వ దావఖానలో ప్రసవించే టట్లు ప్రోత్సహించాలని కోరినారు 30 సంవత్సరాల పైబడిన వారందరికీ నిర్ధారణ పరీక్షలు చేసి వారికి హైపర్ టెన్షన్ మధుమేహము క్యాన్సర్ మరియు మెదడుకు సంబంధించిన ఎలాంటి రోగాలు ఉన్నా కూడా వైద్యాధికారిచే పరీక్షలు నిర్వహించి తగిన చికిత్సలు అందించాలని తెలిపినారు సిబ్బంది సమయపాలన పాటించి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని కోరినారు ఆశా కార్యకర్త నుండి వైద్యాధికారి వరకు తమ విధులను సమయ భావన పాటించకుంటే వారి పైన తగు చర్యలు ఉంటాయని పై అధికారుల సమక్షంలో చర్యలు తీసుకుంటామని తెలిపినారు ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారులు డా. %=ఖ్షవశ్రీఖ ఎ్ఖుఅజవవతీ,ణతీ.ాబఝఖఅ% మరియు సూపర్వైజర్ %ఖుఝంఝఎఎ% సిబ్బంది పాల్గొన్నారు

## పోలవరం ప్రాజెక్టు సందర్శించిన కలెక్టర్ వెట్టి సెల్వి.



జులై 3 బుధవారం, పోలవరం (ప్రజా గొంతుక, విలేఖరి): పోలవరం ప్రాజెక్టు ను కలెక్టర్ వెట్టి సెల్వి బుధవారం సందర్శించారు. ప్రాజెక్ట్ వ్యూ పాయింట్ నుండి వీక్షించారు. అనంతరం ప్రాజెక్ట్ సైట్ లో ఏర్పాటు చేసిన ప్రాజెక్ట్ మోడల్ గ్యాలరీని తిలకించారు. ప్రాజెక్ట్ నిర్మాణం తదితర అంశాలను ఈఈ వెంకటరమణ, అధికారులు కలెక్టర్ కు వివరించారు. అధికారులతో కలిసి ప్రాజెక్టును అక్కడ పనులను కలెక్టర్ నిశితంగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఏ పిఓ యం,సూర్య తేజ, జంగారెడ్డిగూడెం ఆర్డిఓ కే, అద్దయ్య, తాసిల్దార్ ప్రసాద్, ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.





# కృష్ణ డెల్టాకు పట్టిసీమ ఎత్తిపోతల నీరు.

నాలుగు ఎత్తిపోతల పథకాలకు లిఫ్ట్ ద్వారా నీటిని విడుదల చేసిన మంత్రి నిమ్మల రామానాయుడు.



జూలై,3 ,బుధవారం,పోలవరం, (ప్రజా గొంతుక, విలేఖరి): పోలవరం మండలంలోని పట్టిసీమ ఎత్తిపోతల పథకం ద్వారా నీటిని విడుదల చేశారు మంత్రి నిమ్మల రామానాయుడు. మంగళవారం నాడు మంత్రి నిమ్మల రామానాయుడు, ఎమ్మెల్యే చిర్రి బాలరాజు, కలెక్టర్ వెట్టి సెల్వి, వారు ఎత్తిపోతల పథకం వద్ద తోలుత పూజలు చేసి 4,5,6, పంపుల ద్వారా 1050 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. అనంతరం మీడియాతో మంత్రి మాట్లాడుతూ పట్టిసీమ ద్వారా కృష్ణ డెల్టా ప్రజలు ఎదుర్కొంటున్న తాగునీరు సమస్య పరిష్కారంతోపాటు మొదటి పంట ఖరీఫ్ కు సాగునీరు అందుతుందని అలాగే పట్టిసీమ నీరు కృష్ణ డెల్టాకు అందించడం ద్వారా శ్రీశైలం నుంచి కృష్ణకు రావలసిన నీరు రాయలసీమకు మళ్ళించడానికి అవకాశం కలుగుతుందన్నారు. అంతేకాకుండా పురుషోత్తపట్నం ఎత్తిపోతల పథకం ద్వారా ఏలేరు రిజర్వాకి వెళ్లే నీరు స్టీల్ ప్లాంట్ కు, విశాఖకు తాగునీరు అందుతుందని తెలిపారు.పోలవారం ప్రాజెక్ట్ ఆలస్యం జరుగుతుంది కాబట్టే పట్టసీమను చేపట్టారు.. దీని ద్వారా ఏటా 80 టీఎంసీల నీటి వినియోగం జరుగుతోందని గతంలో పట్టిసీమను మాజీ సీఎం జగన్ ఒట్టిసీమ అని ఎద్దేవా చేశారు.కానీ,ఇప్పుడు అదే బంగారమైందన్నారు. పట్టిసీమ పుణ్యమా అని కృష్ణా డెల్టాకు తాగు, సాగునీరు అందుతుందన్నారు.జగన్ పాలన అంతా విధ్వంసాలే. తాగునీటి వ్యవస్థను నిర్వీర్యం చేశారని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఏ పిఓ ఎం, సూర్య తేజ, ఆర్డీవో కె, అద్దయ్య,ఉంగుటూరు ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు, కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వేంకటేశ్వరరావు,ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి కరాటం సాయి,జిల్లా కార్యదర్శి గడ్డమనుగు రవికుమార్, జనసేన మండల అధ్యక్షుడు గుణపర్తి చిన్ని తదితరులు పాల్గొన్నారు.











# నాటిన ప్రతి మొక్క సంరక్షణకు ప్రణాళిక బద్ధంగా చర్యలు...

రాష్ట్ర ఐటి,పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు
ఆలోచన బాగా ఉన్న, ఆచరణ లేకపోతే ఫలితాలు దక్కవు
మొక్కల పెంపకంపై ఖచ్చితమైన ఆడిట్ నిర్వహించాలి
ప్రజా గొంతుక పెద్దపల్లి :




వన మహోత్సవం కార్యక్రమం క్రింద జిల్లాలో నాటిన ప్రతి మొక్క సంరక్షణకు ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకోవాలని, మొక్కల పెంపకం, సంరక్షణలో నాణ్యత పెరగాలని రాష్ట్ర ఐటి, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు అన్నారు. బుధవారం రాష్ట్ర ఐటి, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు పెద్ద కల్వలలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల వద్ద స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు, మునిసిపల్ చైర్ పర్సన్ మమతా రెడ్డి లతో కలిసి మొక్కలు నాటి వన మహోత్సవం కార్యక్రమాన్ని జిల్లాలో ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ, పర్యావరణ సమతుల్యత , మొక్కల పెంపకం, పచ్చదనం ప్రాముఖ్యత విద్యార్థి దశ నుంచే పిల్లలకు తెలియాలనే ఉద్దేశ్యంతో కళాశాల వద్ద వన మహోత్సవం కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నామని అన్నారు. ప్రభుత్వం చేపట్టే ప్రతి కార్యక్రమాన్ని అధికారులు జవాబుదారీతనంతో పూర్తి చేయాలని మంత్రి సూచించారు. మొక్కల పెంపకం చాలా మంచి ఆలోచన అని, దీనివల్ల అనేక లాభాలు ఉంటాయని తెలిపారు. ఆలోచన బాగా ఉన్న ఆచరణ సరిగ్గా లేకపోతే ఆశించిన ఫలితాలు దక్కవని, పటిష్ట కార్యాచరణతో వన మహోత్సవం కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందని అన్నారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని మొక్కలను నాటడంలో పెద్ద లక్ష్యాలను ఏర్పాటు చేసుకోకుండా, తక్కువ మొక్కలు నాటినప్పటికీ వాటిని వంద శాతం సంరక్షించాలని అన్నారు. ఇంటింటికి పంపిణీ చేసే మొక్కలు, రోడ్డుపై నాటే మొక్కల లెక్కలు పక్కాగా ఉండాలని అన్నారు. పెద్దపల్లి, గోదావరిఖని ప్రాంతాల్లో అవసరమైన మేర మొక్కలు నాటి వాటి సంరక్షణకు చర్యలు తీసుకోవాలని, జిల్లాలో ప్రభుత్వం నాటుతున్న మొక్కలు, ఇండ్లకు పంపిణీ చేస్తున్న మొక్కల ఆడిట్ నిర్వహించాలని అన్నారు. మొక్కల పంపిణీ పూర్తి చేసిన తర్వాత రెగ్యులర్ గా ఇంటింటికి సర్వే నిర్వహిస్తూ ఆ మొక్కల స్థితిగతులను ఎప్పటికప్పుడు తెలుసుకోవాలని అన్నారు. పట్టణ ప్రాంతాలలో ప్రజలకు అవసరమైన పూల మొక్కలు, ఇతర మొక్కలు కుండీలలో పెంచే విధంగా అందించే అవకాశాలు పరిశీలించాలని మంత్రి అధికారులకు సూచించారు. మన జిల్లాలో ఉన్న ఎన్.టి.పి.సి., ఆర్.ఎఫ్.సి.ఎల్., సింగరేణి, కేశోరాం సిమెంట్, రైస్ మిల్లులు, మొదలగు పరిశ్రమలు వాటి పరిధిలో పెద్ద ఎత్తున మొక్కలు నాటి సంరక్షించేలా చూడాలని అన్నారు. పచ్చదనం పెంచేందుకు చేపట్టిన వన మహోత్సవం కార్యక్రమాన్ని ఉద్యమంలా కొనసాగించాలని, రాజకీయాలకతీతంగా అందర్నీ కలుపుకొని పనిచేయాలని, ఆర్ అండ్ బీ శాఖ ప్రణాళికలు దృష్టిలో పెట్టుకుని రోడ్డుకు ఇరు వైపులా కొంచెం స్థలం విడిచిపెట్టి మొక్కల పెంపకం చేపట్టాలని మంత్రి సూచించారు. అభివృద్ధి కార్యక్రమాల నిమిత్తం చెట్లను నరికి వేయకుండా ట్రాన్స్ ప్లాంట్ చేసే టెక్నాలజీ అందుబాటులోకి వచ్చిందని దీనిని పూర్తిస్థాయిలో వినియోగించు కోవాలని మంత్రి సూచించారు. మొక్కల పెంపకం ప్రాముఖ్యతను ఇంటింటికి తిరిగి వివరించి ప్రజలకు అవగాహనకల్పించాలని, ప్రజలను భాగస్వామ్యం చేస్తూ వన మహోత్సవం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మంత్రి సూచించారు. కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ మాట్లాడుతూ ప్రస్తుత సంవత్సరం జిల్లాలో 27 లక్షల మొక్కలు నాటేందుకు కార్యాచరణ రూపొందించామని, వంద శాతం నాటిన మొక్కల సంరక్షణకు ప్రణాళికలు సిద్ధం చేశామని అన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు మాట్లాడుతూ, మంత్రి చేతుల మీదుగా వన మహోత్సవం కార్యక్రమం ప్రారంభించు కోవడం చాలా సంతోషకరమని అన్నారు. గతంలో జరిగిన పొరపాట్లను అధిగమిస్తూ వన మహోత్సవం కార్యక్రమాన్ని ముందుకు తీసుకుని పోవాలని అన్నారు.మొక్కలు నాటే సమయంలో కరెంటు పోల్ దగ్గర పెట్టడం, రోడ్డుకు సమీపంలో నాటడం మానివేయాలని ఎమ్మెల్యే సూచించారు. పట్టణంలో ప్రతి ఇంటికి పంపిణీ చేస్తున్న మొక్కల పెంపకాన్ని పర్యవేక్షించేందుకు అందుబాటులో ఉన్న సిబ్బందికి బాధ్యతలు అప్పగించాలని ఎమ్మెల్యే సూచించారు.కార్యక్రమంలో పాల్గొన్న పెద్దపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ మమతా రెడ్డి మాట్లాడుతూ, చెట్ల సంరక్షణ ద్వారా భూ సంరక్షణ సాధ్యమవుతుందని అన్నారు. పెద్దపల్లి పట్టణంలో మున్సిపల్ బడ్జెట్ లో 10 శాతం గ్రీన్ బడ్జెట్ కు కేటాయించుకొని ప్రస్తుత సంవత్సరం లక్షా 30 వేల మొక్కల పెంపకం లక్ష్యంగా ఏర్పాటు చేసుకున్నామని అన్నారు. అవెన్యూ ప్లాంటేషన్ కింద 11 వేల మొక్కలు, బ్లాక్ ప్లాంటేషన్ కింద 7 వేల 600 మొక్కలు, మిగిలిన మొక్కలు ఇండ్లకు పంపిణీ చేసేలా ప్రణాళిక సిద్ధం చేశామని అన్నారు. అవెన్యూ, బ్లాక్ ప్లాంటేషన్లు నాటే మొక్కల సంరక్షణ కోసం అవసరమైన మేరకు ట్రీ గార్డులు, వాటికి నీరు అందే విధంగా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఇండ్లకు అందించే మొక్కలను సంరక్షించాల్సిన బాధ్యతను పౌరులు తీసుకోవాలని, గ్రీన్ పెద్దపల్లి రూపకల్పన కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలలో పౌరులు భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. అంతకుముందు మంత్రి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ తో మాట్లాడుతూ, డిగ్రీ కళాశాల గ్రౌండ్ ను విద్యార్థుల సౌకర్యార్థం గ్రౌండ్ చుట్టూ గార్డెనింగ్, ప్లే గ్రౌండ్ గా అభివృద్ధి చేయాలని, దీనికి సంబంధించిప్రతిపాదనలు రూపొందించి సమర్పించాలని మంత్రి సూచించారు. ఈ సమావేశంలో ఏ.సి.పి. -జి. క్రిష్ణ, పెద్దపల్లి మున్సిపల్ కమీషనర్ శ్రీకాంత్, జిల్లా అటవీ శాఖ అధికారి శివయ్య, డి.ఆర్.డి.ఓ. రవీందర్, జెడ్పీ సి.ఈ.ఓ. నరేందర్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్, బీసీ అభివృద్ధి అధికారి రంగారెడ్డి, జెడ్పిటిసి రామ్మూర్తి, మున్సిపల్ కౌన్సిలర్ లు, ప్రజా ప్రతినిధులు,తదితరులు పాల్గొన్నారు.



## కేంద్ర మంత్రిని కలిసిన మారుతి కిరణ్



కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల): వికారాబాద్ జిల్లా పరిగి నియోజకవర్గం బిజెపి పరిగి అసెంబ్లీ ఇంచార్జ్ మారుతీ కిరణ్ బూనేటి భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షులు,కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి జగత్ ప్రకాశ్ నడ్డాని ఢిల్లీలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.అదేవిధంగా భువనగిరి మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్ ను కలువడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ పరిగి నియోజకవర్గంలో ప్రస్తుతం జరుగుతున్న రాజకీయ సమీకరణాలని అలాగే వచ్చే 2028 లో పరిగి నియోజకవర్గంలో పార్టీ బలోపేతం మరియు పరిగి నియోజకవర్గం అభివృద్ధి గురించి చర్చించిన రాష్ట్ర బీజేపీ కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు మారుతి కిరణ్ బూనేటి.

## విద్యాభ్యాసం తోనే మనిషి లోని మానవత్వం వెల్లివిరుస్తుంది

ప్రజాగొంతుకన్యూస్/సుల్తానాబాద్




విద్యాభ్యాసం తోనే మనిషి లోని మానవత్వం వెల్లివిరుస్తుందనీ,అప్పుడే మనిషి మృగంలా కాకుండా మానవత్వం తో బ్రతుకుతాడని సుల్తానాబాద్ సెయింట్ మేరీస్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ఫాదర్ శౌరెడ్డి పేర్కొన్నారు. బుధవారం పాఠశాల ఆవరణం లో అట్టహాసంగా 2024-25 విద్యాసంవత్సర ప్రారంభ వేడుకలని ఫాదర్ శౌరెడ్డి అద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా విద్యార్థులు బ్యాండ్ మేళాలతో పాఠశాల కరస్పాండెంట్ హెచ్ఎం శౌరెడ్డి,అసిస్టెంట్ ఫాదర్ వినయ్ లను సాదరంగా వేదిక వద్దకు ఆహ్వానించారు. జ్యోతి ప్రజ్వలన చేసినానంతరం ముందుగా నూతనంగా పాఠశాలలో చేరిన విద్యార్థులతో పాటు సిబ్బందిని పువ్వులు అందించి సాదరంగా స్వాగతం పలికారు. ఫాదర్ శౌరెడ్డి మాట్లాడుతూ చాలా మంది పిల్లల తల్లి తండ్రులు తమకు చదువులేకపోయినా,తమ పిల్లల ఉజ్వల భవిష్యత్ కోసం ఆలోచించి మా పాఠశాలలో చేర్పిస్తున్నారని అన్నారు. ప్రతి ఒక్కరూ చదువుకొని తమ బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని,సమయాన్ని స్మార్ట్ ఫోన్,టీవీ,ఫేస్బుక్,ఇన్స్టాగ్రామ్ వంటి సోషల్ మీడియాలకై వ్యర్థం చేయకుండా చదువు పై వుంచి సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ముఖ్యంగా తల్లి తండ్రి,గురువు,దైవానికి ప్రాముఖ్యతనిచ్చి గౌరవించి భయం భక్తితో మెలగాలని అన్నారు. చేడు వ్యసనాలకి బానిసలు కాకుండా మంచిమార్గంలో ముందుకు వెళ్లాలని అప్పుడే అనుకున్న ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని అన్నారు. అనంతరం విద్యార్థిని విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులని అలరించాయి. పుస్తకాలు,స్కూల్ బస్ తాళాలు,చాక్పీస్ తదితర వస్తువులను ఉంచి ప్రత్యేకంగా ఆయుధ పూజ నిర్వహించి విద్యాసంవత్సర సిలబస్ ప్రారంభించారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ హెచ్ఎం ఫాదర్ శౌరెడ్డి, అసిస్టెంట్ ఫాదర్ వినయ్,కార్యక్రమ నిర్వాహకులు ఎస్ రజిత,జావేరియా లతోపాటు సిస్టర్స్ ఎల్సీ,వసంత,బాల, టీచింగ్ స్టాఫ్,పీఈటీ లు ప్రవీణ్,రాకేష్,నాన్ టీచింగ్ స్టాఫ్ తోటపల్లి సంతోష్,నిట్టూరి సంపత్, శైలజ, ఆఫీస్ స్టాఫ్ తుమ్మ సురేష్,మాలిక్, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

## దొడ్డి కొమరయ్య 78వ వర్ధంతి సభను జయప్రదం చేయండి



ప్రజా గొంతుక న్యూస్/ బోనకల్ ప్రతినిధి. మంద అశోక్

జులై 4న,ఖమ్మంలో భక్త రామదాసు కళాక్షేత్రంలో జరిగే దొడ్డి కొమరయ్య 78వ వర్ధంతి సభను జయప్రదం చేయండి, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరవీరుడు దొడ్డి కొమరయ్య వర్ధంతిని జయప్రదం చేయాలని కోరుతూ ఈరోజు పోస్టల్ ఆవిష్కరణ చేయడం జరిగింది భక్త రామదాసు కళాక్షేత్రంలో జరిగే సభకు ముఖ్య అతిథిగాప్రొఫెసర్ హరగోపాల్ సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ కేంద్ర రాష్ట్ర నాయకులు సాదినేని వెంకటేశ్వరరావు ఆవు నూరి మధు సంధ్య చలపతిరావు ఎం శ్రీనివాస్ గోవర్ధన్ తదితరులు పాల్గొని ప్రసంగిస్తారు ముందుగా ధర్నా చౌక్ నుండి పెద్ద ఎత్తున ర్యాలీ ఉంటుంది అనంతరం సభ కార్యక్రమం,ఈ సభకు అన్ని వర్గాల ప్రజల హాజరై విజయవంతం చేయాలని కోరుతున్నాం ఈ పోస్టర్ ఆవిష్కరణ ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఖమ్మం జిల్లా నాయకులుఎం గిరి,బోనకల్ మండల నాయకులు రవి వెంకటేశ్వర్లు రోశయ్య మరియు గోపి జయపాల్ తిరుపతయ్య వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## యువత స్వయం ఉపాధిని ఎంచుకోవడం హర్షణీయం నీలం మధు




ప్రజా గొంతుక ప్రతినిధి వినోద్ కుమార్ జులై 03

ఉద్యోగాల కోసం ఎదురు చూడకుండా యువత స్వయం ఉపాధి ఎంచుకొని వ్యాపార రంగంలోకి ప్రవేశించడం హర్షినియమని కాంగ్రెస్ పార్టీ మెదక్ పార్లమెంట్ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు.గుమ్మడిదల మండల కేంద్రంలో ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు ఆంజనేయులు,సుధాకర్ ఏర్పాటు చేసిన టీ టైం షాప్ ని ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ యువత స్వయం ఉపాధిని ఎంచుకోవడం ద్వారా తమ సొంత కాళ్లపై తాము నిలబడడంతో పాటు మరికొందరికి ఉపాధి కల్పించడానికి అవకాశం ఉంటుందన్నారు.ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు ప్రారంభించిన ఈ వ్యాపారం అభివృద్ధి చెందాలని ఆయన అభిలాషించారు.ఈ కార్యక్రమంలో తిరుమలవాస్, బాల్ రాజ్,మల్లేష్,గోపాల్,మహేష్,శ్రీనివాస్,బిక్షపతిరెడ్డి,యాదగిరి,నాగరాజు, వెంకటేశ్,సురేష్, ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు, తధితరులు పాల్గొన్నారు

## గోదావరిఖని 1 టౌన్ పరిధిలోనీ బ్యాంకుల వద్ద పోలీసుల ఆకస్మిక తనిఖీలు.




ప్రజా గొంతుక న్యూస్/రామగుండం

రామగుండం పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్ ఆదేశాల మేరకు గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి ఆధ్వర్యంలో గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బ్యాంకుల వద్ద అమాయక బాధితుల నుండి డబ్బు దొంగతనాలు, ఏటీఎం ల వద్ద మోసం చేసి డబ్బులు దొంగతనాలకు పాల్పడకుండా, ఇతర నేరాలు జరగకుండా ముందస్తు చర్యల్లో భాగంగా ఆకస్మిక తనిఖీలు నిర్వహించి అనుమానాస్పదంగా ఉన్నటువంటి వ్యక్తులను తనిఖీలు నిర్వహించారు. బ్యాంక్ ల వద్ద భద్రత ఏర్పాట్లు, సీసీ కెమెరాల పనితీరు, అత్యవసర పరిస్థితుల్లో పనిచేసే అలారం సిస్టం పనితీరు ను పరిశీలించారు. బ్యాంకు సంబంధించిన సిబ్బందితో బ్యాంకులలో ఎవరైనా అనుమానాస్పదంగా కనిపించినట్లయితే వెంటనే డయాల్ 100 కాని, స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని తెలపారు. ఈ తనిఖీల్లో గోదావరిఖని వన్ టౌన్ సబ్ ఇన్స్పెక్టర్ , సిబ్బంది పాల్గొన్నారు.




## గ్రూప్ 2 అభ్యర్థులు గ్రాండ్ టెస్ట్ లో పాల్గొనేందుకు జులై 5 లోపు దరఖాస్తు చేసుకోవాలి ...

బీసీ స్టడీ సర్కిల్ సంచాలకులు డాక్టర్ యం.రవి కుమార్

ప్రజ గొంతుక పెద్దపల్లి :

కరీంనగర్ బీసీ స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో జరిగే గ్రూప్ 2 గ్రాండ్ టెస్ట్ లో పాల్గొనేందుకు ఆసక్తి గల గ్రూప్ 2 అభ్యర్థులు జులై 5 లోపు దరఖాస్తు చేసుకోవాలని కరీంనగర్ బీసీ స్టడీ సర్కిల్ సంచాలకులు డాక్టర్ రవికుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

తెలంగాణ ప్రభుత్వం నిర్వహించే గ్రూప్ 2 పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులకు కరీంనగర్ బీసీ స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో గ్రూప్ 2 గ్రాండ్ టెస్ట్ లను జులై 8, 9, 15, 16, 22, 23, 30, 31 తేదీలలో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12-30 గంటల వరకు, అలాగే మధ్యాహ్నం 1-30 నుంచి సాయంత్రం 4 గంటల వరకు నిర్వహిస్తున్నట్లు, ఆసక్తిగల ఉమ్మడి కరీంనగర్ జిల్లా అభ్యర్థులు తమ దరఖాస్తులను ఆన్ లైన్ ద్వారా %ఓఓఓ.స్త్రఎెఎెర్‌బుఎఎెఅఠీఎెశ్రీవ.ఎెస్త్రస్త్ర.స్త్రశీజ.ఱఅ% వెబ్ సైట్ లో జూలై 5 లోపు సమర్పించాలని, మరిన్ని వివరాలకు కార్యాలయ సమయాల్లో 0878-2268686 ఫోన్ నెంబర్ నందు సంప్రదించాలని రవి కుమార్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## జిన్నారం మండలంలో 30 లక్షల అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన జిన్నారం ఎంపీపీ రవీందర్ గౌడ్



ప్రజా గొంతుక ప్రతినిధి వినోద్ కుమార్ జూలై 03

సంగారెడ్డి జిల్లా జిన్నారం మండలంలోని వివిధ గ్రామాలలో అభివృద్ధి కార్యక్రమాలకు జిన్నారం ఎంపీపీ రవీందర్ గౌడ్ ఎంపీడీవో అరుణ వైస్ ఎంపీపీ గంగు రమేష్. ఎంపిటిసిలు జానా బాయ్ లావణ్య నరేష్ సంతోష మహేష్ తో కలిసి 30 లక్షల నిధులతో జిన్నారం వావిలాల చౌదరి గూడెం కొర్లకుంట మాదారం కొడకంచి మంగంపేట్ ఉట్ల రాలకత్వ శివానగర్ అండూర్ ఇమామ్ నగర్ గ్రామాలలో శంకుస్థాపనలు చేయడం జరిగింది. ఎంపీపీ మాట్లాడుతూ మండలంలోని అండర్ గ్రౌండ్ డ్రైనేజీలు పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేయడం జరిగిందని మరో పది రోజుల్లో మూడు కోట్ల నిధులతో జిల్లా మంత్రివర్యులు దామోదర్ రాజనర్సింహ చేత అభివృద్ధి కార్యక్రమాలు శంకుస్థాపనలు చేయడం జరుగుతుందని తెలిపారు. జిన్నారం మండలం మరింత అభివృద్ధిలోకి తీసుకెళ్లడానికి తమ వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్డే కృష్ణ. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆందూర్ సత్యనారాణ. జయప్రకాష్. రాజు గౌడ్ .యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు యనగండ్ల నరేందర్. మాజీ ఉప సర్పంచ్ లు జింకల రవి. రమేష్. రవి గౌడ్. గ్రామ కార్యదర్శులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## ప్లాంటేషన్ గుంతల తవ్వకాన్ని పరిశీలించిన...



అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ

ప్రజా గొంతుక పెద్దపెల్లి :

స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ బుధవారం పెద్దపల్లి మండలం పెద్దబొంకూర్ గ్రామంలో వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా అవెన్యూ ప్లాంటేషన్ క్రింద మొక్కలు నాటేందుకు తవ్వుతున్న గుంతలను పరిశీలించారు. అవెన్యూ ప్లాంటేషన్ క్రింద మొక్కలు నాటే సమయంలో రోడ్డుకు ఇరువైపులా కొంత స్థలం విడిచిపెట్టి మొక్కలు నాటాలని, దానికి అనుగుణంగా గుంతలు తవ్వాలని అన్నారు. అదేవిధంగా విద్యుత్ స్తంభాల వద్ద, వైర్ల క్రింద మొక్కలు నాటేందుకు గుంతలు తవ్వరాదని అదనపు కలెక్టర్ సూచించారు. అనంతరం పెద్దపల్లి ఎంపీడీవో కార్యాలయంలోని ప్రజా పాలన కేంద్రాన్ని అదనపు కలెక్టర్ తనిఖీ చేసి అక్కడి సిబ్బందికి పలు సూచనలు చేశారు.ఈ పర్యటనలో అదనపు కలెక్టర్ వెంట జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి రవీందర్, పెద్దపల్లి ఎంపీడీఓ, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పొంచి ఉన్న ప్రమాదం




ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి // చర్ల //

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం చింతగుప్ప, కూర్నపల్లి ప్రధాన రహదారిపై ఎండిపోయిన భారీ వృక్షము చెదలు పట్టి దర్శనమిస్తున్నది. గాలి దుమ్ములు వచ్చిన భారీ వర్షాలు పడిన ఈ భారీ వృక్షము రోడ్డుపై విరిగిపడే అవకాశం ఉన్నది ఈ రహదారి మార్గం ద్వారా ఎంతోమంది ప్రజలు ప్రయాణాలు చేస్తూ ఉంటారు ప్రమాదవశాత్తు రోడ్డుపై వెళ్లే పాదాచారుల పైన గాని ప్రయాణం చేస్తున్న వాహనదారులపై గాని విరిగిపడితే ప్రమాదం జరిగే అవకాశం ఉంది కనుక సంబంధిత అధికారులు వెంటనే స్పందించి చెట్టును తొలగించాలని గ్రామస్తులు, వాహనదారులు తెలిపారు.

# పాలస్తిన ప్రజలకు మద్దతుగా జూలై 6న నిరసన దినంగా పాటించుదాం




సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పిలుపు.......

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి.ఇరుగు పుల్లారావు

పాలస్తీనాపై ఇజ్రాయిల్ దురాక్రమణను మానవహోమాన్ని ఖండించండి స్వతంత్ర పాలస్తీనా హక్కుకు మద్దతు ఇవ్వండి. పా లస్తీనా ప్రజలకు మద్దతుగా జులై 6న దేశవ్యాప్త నిరసనది నంగా పాటించండి పిలుపును జయప్రదం చేయాలని,మధిరలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఆధ్వర్యంలో కరపత్రాలా విష్కరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా,పార్టీ రాష్ట్ర నాయకులు సి వై పుల్లయ్య మాట్లాడుతూ, పాలస్తీనా 1948 నుండి నేడు నేడు తీవ్రస్థాయిలో ఇజ్రాయేల్ పాలకుల దురాక్రమణ హత్యా కాండలకు లోనవుతుందని ఇశ్రాయేలు చర్యలు భయంకరమైన వని ఆయన విమర్శించారు. నేటికి 37,600మందికి పైగా పాలస్థినియన్లు ఇజ్రాయిల్ చేతిలో హ తులైనట్లు రూడీ అయిందని, వారిలో 70 శాతం మంది పిల్లలు మరియు మహిళలు హతులైనరాని ఆయన ఆవేదన చేశారు. కనుక యూఎస్ మరియు ఇతర పశ్చిమ సామ్రాజ్యవాద శక్తులు ఇశ్రాయేలుకు మద్దతు ఇవ్వడం మానేయాలని ఆయన డిమాండ్ చేశారు. జియోనిస్టు ఇజ్రాయిల్ తో భారత ప్రభుత్వం అన్ని సంబంధాలను తెం చుకోవాలనిఆయన డిమాండ్ చేశారు. పాలస్తీనా పై అన్ని దాడులను ఇజ్రాయిల్ ఆపాలని ఆయన డిమాండ్ చేశారు. ఇజ్రాయేల్ వెంటనే సాయుధ బలగాలను వెనక్కి తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. రప్పా మరియు మిగిలిన గాజా పాలస్తీనాలో మానవతా సహాయాన్ని అనుమతించాలని, గాజా యొక్క బహుళ సంవత్సరాల పునర్ని ర్మాణ కోసం యు ఎన్ ప్రణాళికను వెంటనే అమలు చేయాలనిఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ వైరా డివిజన్ కార్యదర్శి కె అర్జున్ రావు, వైరా మధిర మండల కార్యదర్శి ఎల దండి బాబు, పి వై ఎల్ జిల్లా కార్యదర్శి ఎన్ వీ రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు సైబర్ నేరాలపై,గంజాయి, డ్రగ్స్ పై అవగాహన






ప్రజా గొంతుక న్యూస్/రామగుండం

రామగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్ ఆదేశాల మేరకు రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధి పెద్దపల్లి జోన్ గోదావరిఖని పట్టణంలోని కాకతీయ జూనియర్ కళాశాల లో సైబర్ సెక్యూరిటీ ఇన్స్పెక్టర్ కృష్ణ మూర్తి ఆధ్వర్యంలో సైబర్ క్రైమ్స్, గంజాయి, డ్రగ్స్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించి జరిగింది. ఈ కార్యక్రమానికి సైబర్ క్రైమ్స్ ఏసిపి వెంకటరమణ ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏసీపి మాట్లాడుతూ,రోజురోజుకు కొత్త పుంతలు తొక్కుతున్న సైబర్ నేరాల పట్ల విద్యార్థులు, ప్రజలు అవగాహన కలిగి ఉండాలని, సోషల్ మీడియాలో వస్తున్న అనేక వెబ్సైట్ల ద్వారా సైబర్ నేరగాళ్లు నేరాలకు పాల్పడుతున్నారని, సైబర్ నేరాలు ఎక్కువ అవుతుండడంతో రామగుండం సైబర్ క్రైమ్స్ పోలీసులు సైబర్ నేరాలపై, గంజాయి, డ్రగ్స్ పై అవగాహన కల్పిస్తున్నాం అన్నారు. ఇటీవల చోటు చేసుకుంటున్న సైబర్ నేరాలు పెట్టుబడుల మోసాలు, ఓటీపీ, వీడియో కాల్స్, లోన్ యాప్ లు, ఫెడెక్స్ కొరియర్ పేరుతో జరుగుతున్న మోసాలు తదితరాల గురించి విద్యార్థులకు వివరించారు. ఆండ్రాయిడ్ ఫోన్ వినియోగదారులు పెరుగుతుండటంతో సైబర్ మోసాలు పెరుగుతున్నాయని మోసగాళ్ల ఉచ్చులో పడి నష్టపోకుండా ఉండాలని, తమ ఇంటికి వెళ్ళాక చుట్టూ ప్రక్కల వారికి, మీ గ్రామంలలో కూడా సైబర్ నేరాలపై అవగాహన కల్పించాలని విద్యార్థులకు తెలిపారు. ప్రస్తుత కాలంలో చిన్న చిన్న విషయాలకే తీవ్ర ఒత్తిడి లో క్షణిక ఆవేశం లో మనిషి తనను తాను కంట్రోల్ చేసుకోలేక చనిపోవాలని నిర్ణయం తీసుకుంటారు కానీ తర్వాత తన కుటుంబ సభ్యులు ఎంత బాధ పడేది అర్థం చేసుకోలేరు అని అన్నారు. ఎలాంటి సమస్యనైనా దైర్యంగా ఎదుర్కోవాలి తప్ప ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు.నేటి యువత చెడు అలవాట్లకు బానిసలై చివరకు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని, మంచి నడవడికపైనే జీవితం ఆధారపడి ఉంటుందన్నారు. యువత చెడు వ్యసనాలకు అలవాటు చట్ట వ్యతిరేక కార్య కలాపాలకు పాల్పడుతూ భవిష్యత్తు నాశనం చేసుకుంటున్నారని అన్నారు. చుట్టుపక్కల గాని మీ గ్రామంలో కానీ ఎవరైన గంజాయి లేదా మత్తు పదార్థాల విక్రయాలు, రవాణా, వినియోగం లాంటి చర్యలకు పాల్పడినట్లుగా గమనిస్తే, వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని అన్నారు,ఈ కార్యక్రమం లో క్రైమ్ ఇన్స్పెక్టర్ కృష్ణమూర్తి, సిబ్బంది వెంకటేష్, కుమార్, శ్రీనివాస్, కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## పెద్దమ్మ గుడి నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ముదిరాజ్ సంఘం నాయకులు



ప్రజా గొంతుక / ఆత్మకూర్

ఆత్మకూర్ మండల పరిధిలోని కొరటికల్ గ్రామంలో ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు చామకూర ఆంజనేయులు పెద్దమ్మ గుడి నిర్మాణానికి శంకుస్థాపన చేశారు ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం ఉపాధ్యక్షులు చామకూర పెంటయ్య కార్యదర్శి మురళి నారాయణ శీను నరేందర్ ముత్తయ్య నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## చేనేత జౌళి శాఖ మంత్రిని సన్మానించిన పద్మశాలీలు



ప్రజా గొంతుక న్యూస్/ పెద్దపల్లి

తెలంగాణ రాష్ట్ర చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ను పెద్దపెల్లి జిల్లా పద్మశాలి సంఘం అడహకు కమిటీ నేతలు ఘనంగా సన్మానించారు. బుధవారం హైదరాబాద్ లోని సచివాలయంలో మంత్రి చాంబర్ లో పద్మశాలి సేవ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి గడ్డం జగన్నాథం, రాష్ట్ర అధ్యక్షులు కామర్తకు మురళి ఆధ్వర్యంలో కలిసి పద్మశాలి సమస్యలపై చర్చించారు సుల్తానాబాద్ మండల కేంద్రంలో ఉన్న శ్రీ శ్రీనివాస చేనేత సహకార సంఘాన్ని పునరుద్ధరించాలని మంత్రిని కోరారు. రాష్ట్రవ్యాప్తంగా పద్మశాలి నేతలు ఎదుర్కొంటున్న సమస్యలను మంత్రి దృష్టికి తీసుకురాగా స్పందించిన మంత్రి సమస్యలు పరిష్కరించేందుకు. కృషి చేస్తామని అన్నారు. అనంతరం చేనేత జోలి శాఖ ప్రిన్సిపాల్ సెక్రెటరీ శైలజ రామయ్యర్ పద్మశాలీల సమస్యలను సానుకూలంగా విని మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, దృష్టికి తీసుకువెళ్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా అడక్ కమిటీ అధ్యక్షులు వలస నీలయ్య, జిల్లా కమిటీ సభ్యులు బూర్ల లక్ష్మి నారాయణ, పెగడ చందు, యాదంగి లక్ష్మణ్, గాదాసు రవీందర్, గోలి శ్రీనివాస్, ఎనగంటి ఆగయ్య, లతోపాటు పలువురు పాల్గొన్నారు.

## వ్యవసాయం పండుగలా మారాలంటే అన్నదాతను ప్రోత్సహించాలి




చేబోలు వెంకటేశ్వరరావు.....

ప్రజా గొంతుక న్యూస్/ బోనకల్ ప్రతినిధి. మంద అశోక్

తెలంగాణ ప్రభుత్వం రైతు భరోసా పథకంపై ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించడంలో భాగంగా మండల పరిధిలోని రావినూతల రైతు వేదిక నందు చర్చావేదిక నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో పాల్గొన్న మండల కాంగ్రెస్ నాయకులు చేబ్రోలు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ సాగులో ఉన్న భూములకు మాత్రమే భరోసాని వర్తింపచేయాలని, మునుముందు రోజుల్లో వ్యవసాయంపై అన్నదాతల ఆశలు సన్నగిల్లకుండా ఉండాలి అంటే వ్యవసాయం చేసే రైతులకు తగిన ప్రోత్సాహకాలను అందిస్తూ, వారు పండించిన పంటల పైన బోనస్ కూడా అందిస్తే మరింతమంది రైతులు ముందుకు వచ్చి వ్యవసాయాన్ని పూర్తిగా మార్చుకునే అవకాశం ఉందని తెలియజేశారు. కార్యక్రమంలో అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## దోషులను కఠినంగా శిక్షించాలి

ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి. ఇరుగు పుల్లారావు





చింతకాని మండలం ప్రొద్దుటూరు గ్రామం లో ఇటీవల పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న బోజడ్ల ప్రభాకర్ కుటుంబాన్ని పరామర్శించి వారిని ఓదార్చిన జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు ,మాజీ విత్తన అభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు బొజడ్ల ప్రభాకర్ కుటుంబాన్ని ఆదుకోవాలని.దోషులను కఠినంగా శిక్షించాలి.25 లక్షలు నష్ట పరిహారం ఇవ్వాలికుటుంబం లో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలి.ప్రభాకర్ పట్టా పాస్బుక్ ఉన్న ఆధారంగా అతని భూమి అతనికి ఇవ్వాలి.చింతకాని మండలం ప్రొద్దుటూరు గ్రామంలో భోజన ప్రభాకర్ అనే రైతు పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకోవడం జరిగింది 40 సంవత్సరాలుగా పట్టాదార్ పాస్ పుస్తకం ఉండి వారసత్వంగా సాగు చేసుకుంటున్నా ప్రభాకర్ భూమిని కొందరు దుండగులు జెసిబి, ప్రొక్లైన్లతో లతో ధ్వంసం చేసి పొలం మధ్యలో కాలువ కొట్టగా రైతు చట్టపరమైన న్యాయం కోరగా ఎటువంటి న్యాయం జరగకపోవడంతో పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నారు వారి కుటుంబానికి న్యాయం జరగాలని పైన తెలిపిన డిమాండ్లను ప్రభుత్వం నెరవేర్చాలని జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు డిమాండ్ చేశారు. నేరుగా వారి పొలం దగ్గరికి వెళ్లి జరిగిన పరిస్థితిని పరిశీలించారు అనంతరం వారి ఇంటికి వెళ్లి వారి తల్లిదండ్రులను పిల్లలను ఓదార్చారు.కార్యక్రమంలో బి ఆర్ ఎస్ చింతకాని మండల పార్టి అధ్యక్షులు పెంట్యాల పుల్లయ్య,కార్యదర్శి బొడ్డు వేంకట రామారావు, గురిజాల హనుమంతరావు, పెనుగోటి రత్నాకర్, వేముల నరసయ్య, పిన్నెల్లి శ్రీనివాస్ తదితరులు హాజరైనారు.

## సీఎం ఊరుకెళ్లే రోడ్డు... ఇరుకు రోడ్డు

పట్టించుకోని సంబంధిత అధికారులు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :- ఇది సీఎం రేవంత్‌రెడ్డి స్వగ్రామమైన కొండారెడ్డిపల్లి మీదుగా వెళ్లే దారి. ఉప్పునుంతల మండల కేంద్రం నుండి వంగూరు వరకు డబుల్ రోడ్డు పనులు పూర్తయినా... ఉప్పునుంతల, కాంసానిపల్లిలో మాత్రం అసంపూర్తిగా రోడ్డు పనులు ఉన్నాయి. కొద్దిపాటి దూరంలో కాంసానిపల్లి, ఉప్పునుంతలలో రోడ్డు విస్తరణ పనులు నేటికీ మొదలు పెట్టలేదు.



హైద్రాబాద్ నుండి శ్రీశైలం వెళ్లే వారు, అచ్చంపేట నుండి హైద్రాబాద్‌కు వెళ్లే వారు ఎక్కువ శాతం ఈ రోడ్డు మార్గం గుండానే వెళ్తున్నారు. దూర, వ్యయభారం తగ్గడంతో పాటు... సీఎం స్వంత ఊరు నుండి వెళ్తున్నామన్న ధీమాతో ఈ రోడ్డు గుండా వెళ్దామంటే ఉప్పునుంతల పోచమ్మ గుడి ప్రాంతంలో, కాంసానిపల్లిలోని అంబేద్కర్ చౌరస్తా నుండి గ్రామ పంచాయతీ వరకు ఇరుకైన రోడ్డు ఉండటంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం కల్గుతుంది. ఇరుకైన రోడ్డుపైనే రాళ్లు, ఇతర వస్తువులు ఉంచి కనీసం ఒక్కకారు, చిన్న వాహనం కూడా వెళ్లడానికి స్థలం లేకపోవడంతో దిక్కుతోచని స్థితిలో ప్రయాణీకులు వెళ్లాల్సి వస్తోంది. దూర, వ్యయ భారం తగ్గుతుందని ఈ మార్గం గుండా వెళ్దామంటే అన్ని ఆటంకాలే కల్గుతున్నాయి. అత్యవసర సమయంలో హైద్రాబాద్, కల్వకుర్తికి తక్కువ దూరం ఉందని ఈ మార్గం గుండా వెళ్దామనుకున్న వారికి నరకమే కన్పిస్తుంది. ఈ మార్గం గుండా ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు, వ్యాపారులు, దూర భారం తగ్గుతుందని నిత్యం వందలాది ప్రైవేటు వాహనాలు, ఆర్టీసీ బస్సులు, లారీలు, డీసీఎంలు, ఇతర వాహనాలు వెళ్తున్నాయి. ఉప్పునుంతల పోచమ్మ గుడి నుండి ప్రాంతంతో పాటు, కాంసానిపల్లి గ్రామం మధ్య నుండి రోడ్డు మార్గం ఉండటంతో తీవ్ర అంతరాయం కల్గుతోందని వాహనదారులు అంటున్నారు. అలాగే రోడ్డుపైనే ప్రైవేటు వాహనాలు నిలిపి ఉంచడం కూడా అంతరాయం కల్గుతోంది. ప్రమాదాలు కూడా అధికంగానే జరుగుతున్నాయి. ఆ గ్రామాలకు పంచాయతీ కార్యదర్శులు, సంబంధిత ఆర్‌అండ్‌బీ అధికారులు ఉన్నా... నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. సమస్య గూర్చి వారికి తెలిసినా పెడ చెవిన పెడుతున్నారు. వారికి వివిధ మాధ్యమాల ద్వారా సమస్యను కళ్లకు కట్టినట్లు పంపించినా... అది మాకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. సంబంధిత ఉన్నతాధికారులు ఈ మార్గంపై ప్రత్యేక దృష్టి సారించి త్వరగా సమస్యను పరిష్కరించాలని వాహనదారులు, ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

# సర్వసభ్య సమావేశాలలో పాల్గొన్న ఎమ్మెల్యే విజయరమణ రావు .





ప్రజా గొంతుక న్యూస్/పెద్దపల్లి

పదవి ఉన్నా లేకున్నా ప్రజలతో మమేకమై ఉన్న వాళ్లను ప్రజలు ఆదరించి ప్రజా ప్రతినిధి చేస్తారని ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు అన్నారు..బిపెద్దపల్లి , కాల్వశ్రీరాంపూర్ మండలాల్లో మండల ప్రజాపరిషత్ కార్యాలయలల్లో సర్వసభ్య సమావేశాలాల్లో పాల్గొని దిశ నిర్దేశం చేసిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు . పెద్దపల్లి మండల పరిషత్ ఆవరణలో నూతనంగా నిర్మించిన దుకాణ సముదాయాలను (షేటర్స్) ను స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి ప్రారంభించిన ఎమ్మెల్యే విజయరమణ రావు. ఈ సర్వసభ్య సమావేశాలలో ఎంపీపీలతో పాటు ఎంపిటీసీల పదవీకాలం పూర్తయిన వారిని పూలమాలలతో, శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ, నాయకునికి అహంకారం ఉండకుండా ప్రజలతో మమేకమైన ఉండాలని అన్నారు. ప్రజలు ప్రజాప్రతినిధులను ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉంటారు అన్నారు. ప్రజలకు నచ్చకుంటే ఓటుతో బుద్ధి చెప్తారు అన్నారు. నాయకునిగా ఎదగాలంటే ప్రజా సమస్యలు ఎప్పుడు ముందుండి పని చేస్తే ప్రజలు ఎల్లవేళలా నాయకుని ఆదరిస్తారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీలు, జడ్పిటిసిలు, ఎంపిటీసీలు, గ్రామాల మాజీ సర్పంచ్లు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు , తదితరులు పాల్గొన్నారు.

## పదవి విరమణ పురస్కరించుకొని మొక్కలు నాటిన ఎంపీడీవో ఎంపీపీ



ప్రజా గొంతుక నెక్కొండ ప్రతినిధి

వరంగల్ జిల్లా నెక్కొండ మండలం వన మహోత్సవాన్ని పురస్కరించుకొని మండల పాలకవర్గం పదవీ విరమణ సందర్భంగా జామ పండ్ల మొక్క నాటించిన వన ప్రేమికుడు నల్లగొండ సమ్మయ్యవన మహోత్సవం పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి గౌరవ శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో మండల పాలకవర్గం పదవి విరమణ సందర్భంగా జాతీయ మహానంది అవార్డు గ్రహీత ప్రముఖ వన ప్రేమికుడు నల్లగొండ సమ్మయ్య ఆధ్వర్యంలో ఎంపీపీ రమేష్, ఎంపీడీవో వీరేశ్, చేతుల మీదుగా జామ పండ్ల మొక్క నాటించారు ఈ సందర్భంగా ఎంపీడీవో వీరేశ్ , మాట్లాడుతూ కాలుష్యం నివారించడానికి పర్యావరణ పరిరక్షణకు కొన్ని వేల మొక్కలు నాటి చెట్లను పెంచి పర్యావరణం ను కాపాడుతున్న సమ్మయ్య సేవను అభినందించారు సమ్మయ్యను ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలన్నారు ఈ సందర్భంగా ఎంపీపీ. రమేష్ , మాట్లాడుతూ మండల పాలకవర్గం పదవీ విరమణ బాధాకర విషయమైన కొన్ని సంవత్సరంలు గుర్తుండిపోయేలా మా చేతుల మీదుగా మొక్కలు నాటించడం చాలా సంతోషంగా ఉందని తన ఆనందాన్ని వ్యక్తం చేశారు చెట్లను పెంచడం సంతోషకరమైన విషయం గుండ్రపల్లి గ్రామం కడుబీద లేబర్ కుటుంబంలో జన్మించిన సమ్మయ్య అధికారులతో అనాధికారులతో మొక్కలు నాటించి మన్ననలు పొంది కొన్ని అవార్డులు పొందారని సమ్మయ్య చేసే సామాజిక సేవను ప్రభుత్వం గుర్తించి ప్రతినెల పారితోష్కం అందేవిధంగా ఏర్పాటు చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సరోజన , వైస్ ఎంపీపీ శ్రీనివాసు ,ఏఈ రాజ్ కుమార్, ఏపీఓ జాకోబ్, ఎంపీటీసీలు మరియు తదితరు పాల్గొన్నారు



# ప్రమాదాలు నివారించడానికి బ్లాక్ స్పాట్ లో ఫ్లైఓవర్ నిర్మాణాలు



ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్

రాబోయే రోజుల్లో చౌటుప్పల పట్టణం ఒక హబ్ గా మారబోతుందనీ భవిష్యత్తు తరాలకు 50,ఏళ్ల వరకు ఉండేలా చక్కదిద్దుతూ అభివృద్ధి చేస్తున్నామనీయాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల పురపాలక చైర్మన్ వెన్ రెడ్డి రాజు అన్నారు. పురపాలక సంఘం కార్యాలయంలో మీడియా సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు.చౌటుప్పల మున్సిపాలిటీని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి ల సహకారంతో చౌటుప్పల్ ను అభివృద్ధి పథంలోకి తీసుకెళ్తున్నామని, ప్రమాదాలు నివారించడానికి మంత్రి సహకారంతో బ్లాక్ స్పాట్ లలో ఫ్లైఓవర్ నిర్మాణాలు జరుగుతున్నాయని అన్నారు.ఫ్లైఓవర్ నిర్మాణం చౌటుప్పల్ లో 2.5 కిలోమీటర్లు ఉంటుందని అన్నారు.చౌటుప్పల్ లో చిన్న కొండూరు రోడ్ విస్తరణకు ప్రజలు సహకరించాలని అయన అన్నారు..



## ప్రజా శివసేన సేవా సమితి ఆధ్వర్యంలో అనాధ పిల్లలకు బియ్యం పంపిణీ

ప్రతి ఒక్కరూ సేవ గుణం కలిగి ఉండాలి.
ప్రజా శివసేన సమితి అధ్యక్షుడు బోళ్ల స్వామి
ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్:

ప్రజా శివసేన సేవా సమితి ఆధ్వర్యంలో స్పందన అనాధ ఆశ్రమంలో 50 కేజీల బియ్యం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ప్రజా శివసేన సేవా సమితి వ్యవస్థాప అధ్యక్షులు బోళ్ల స్వామి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సేవా గుణం కలిగి ఉండాలని, ముఖ్యంగా యువత ప్రతి ఊళ్లో ప్రతిపటనలో ప్రతి వార్డులో యువత ముందంజలో ఉండి సేవా కార్యక్రమాలు చేయాలని కోరారు.ముఖ్యంగా యువత కొందరు గంజాయి కి బానిస అవుతున్నారు. ప్రతి ఊళ్లో ప్రతి వార్డులో గంజాయిని తరిమికొట్టేందుకు ఉద్యమం యువత ప్రారంభించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పిట్టల రాకేష్. సిరిమ్లల్లా రాకేష్.ఏం మహేష్. నేదురి రాకేష్. కొమ్ము రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రికి అదనంగా వంద పడకలు కేటాయించాలి.



పాలడుగు ప్రభావతి ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి డిమాండ్.
ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి షేక్ షాకీర్ నల్లగొండ జిల్లా దేవరకొండ

డయాలసిస్ సౌకర్యాలను మరింత పెంచాలి.డాక్టర్లు సమయపాలన పాటించాలి.మౌలిక వసతులను మెరుగుపరచాలి.పాలడుగు ప్రభావతి ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి డిమాండ్. పెరుగుతున్న రోగుల సంఖ్య కనుగుణంగా వేగవంతంగా దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రిని అదనంగా వంద పడకల ఆసుపత్రిగా తీర్చిదిద్దాలని ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు ప్రభావతి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.నల్లగొండ జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ దావకానాల పనితీరుపై ఐద్వా జిల్లా కమిటీ సర్వేలు నిర్వహిస్తుంది. అందులో భాగంగానే బుధవారం దేవరకొండ ప్రభుత్వ దావకానను ఐద్వా జిల్లా కమిటీ సందర్శించి అక్కడి రోగులతో మాట్లాడి వైద్య బృందంతో మాట్లాడి అక్కడ పరిస్థితులపై తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా పాలడుగు ప్రభావతి మాట్లాడుతూ దేవరకొండ ప్రాంతము అంటేనే నిరుపేద గిరిజనులతో కూడుకున్న ఒక సమూహమని ఈ ప్రాంత ప్రజలంతా దారిద్ర రేఖకు దిగువన ఉన్నవారే అన్నారు. ఈ ప్రాంత ప్రజలు అధికంగా ప్రభుత్వ వైద్యాన్ని నమ్ముకునే జీవనాన్ని కొనసాగిస్తారని వారన్నారు. ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా మెరుగైన వైద్యం అందించాలని విజ్ఞప్తి చేశారు. రోగుల తాకిడి ఎక్కువగా ఉన్నందువల్ల ఈ ప్రభుత్వాసుపత్రికి జిల్లా కలెక్టర్ గారు చొరవ తీసుకొని అదనంగా 100 పడకలు కేటాయించాలని వారు కోరారు. వైద్యులు సమయపాలన పాటించి సకాలంలో వైద్యం అందించాలన్నారు.ఐద్వా జిల్లా అధ్యక్షురాలు పోలేబోయిన వరలక్ష్మి మాట్లాడుతూ ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేసి సరైన సౌకర్యాలు కల్పించాలని కోరారు. కొంత మౌలిక వసతుల ప్రతిస్తంభన కనపడుతుందని మంచినీటి సౌకర్యంతో పాటు మిగతా మౌలిక వస్తువులను సంపూర్ణంగా కల్పించాలన్నారు. అదనంగా డయాలసిస్ బెడ్స్ ని ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐద్వా రాష్ట్ర కమిటీ సభ్యురాలు పద్మ,పద్మ, పుష్పలత,లక్ష్మి విజయ్ కెవిపిఎస్ రమణ, ఎల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.ఉద్యమ నమస్కారాలతో దేవరకొండ పద్మ ఐద్వా దేవరకొండ నియోజకవర్గం బాధ్యురాలు

# నేడు (జులై4) పిల్లలకు హాలిడే.. దేశ వ్యాప్తంగా విద్యార్థి సంఘాల బంద్



ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర కార్యదర్శి పెర్మల పవన్
ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట

:- నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్.టీ.ఎ) నిర్వహించిన పలు పోటీ పరీక్షల్లో అవకతవకలు జరిగాయని ఆరోపిస్తూ నేడు దేశవ్యాప్త ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్, ఏఐఎస్ఏ,ఎన్ఎస్‌యూఐ విద్యా సంస్థల బంద్ ను ప్రకటించాయి. ఇటీవల జరిగిన నీట్, యూజీసీ నెట్ పరీక్షల్లో అవకతవకలకు బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని విద్యార్థి సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. నీట్ పేపర్ లీకేజీకి నిరసనగా జులై 4న విద్యా సంస్థల భారత్ బంద్ నిర్వహిస్తున్నట్లు అందుకూ ప్రతి ఒక్కరూ సహకరించాలని ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర కార్యదర్శి పెర్మల పవన్ పిలుపునిచ్చారు. నీట్ పేపర్ లీకేజీపై ప్రధాని నరేంద్ర మోదీ ఇప్పటివరకు స్పందించలేదని మండిపడ్డారు. గత పదేండ్లలో 70 పరీక్ష పేపర్లు లీక్ అయ్యాయని..దీనివల్ల దేశ ప్రతిష్ట మసకబారుతున్నదని ఆరోపించారు. మోదీ పాలనలో పరీక్ష ప్రశ్న పత్రాల లీకేజీలు సర్వసాధారణం అయ్యాయి. పోటీ పరీక్షల నిర్వహణలో నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ విఫలం అయ్యింది. ఈ విషయాలపై దేశ ప్రధాని మౌనంగా ఎందుకు ఉన్నారు. దేశ విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ నీట్ లీకేజీపై నిర్లక్ష్య పూరిత వ్యాఖ్యలు చేస్తున్నారు. దీనిబట్టి చూస్తే పేపర్ లీకేజీలకు బీజేపీ నేతలే కారణమని అనుమానాలు వస్తున్నాయని ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర కార్యదర్శి పెర్మల పవన్ అన్నారు.

## తీన్మార్ మల్లన్నకు మంత్రివర్గంలో చోటు కల్పించాలి.



కోఆర్డినేటర్ పోతుల రాజమల్లు..
ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్:

ప్రజాగళం, ప్రజాకలం క్యూ న్యూస్ అధినేత జర్నలిస్ట్ గా తీన్మార్ మల్లన్న, రాష్ట్ర ప్రజల సమస్యల పట్ల ఎప్పటికప్పుడు స్పందిస్తూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అవినీతి ఆరోపణలు ఎండగడుతూ ఎక్కడ అవినీతి అన్యాయం జరిగిన ప్రజలకు తన క్యూ న్యూస్ ఛానల్ మరియు శరణార్థి తెలంగాణ పత్రిక ద్వారా ప్రచారం చేస్తూ ప్రజలకు తెలియపరుస్తూ ప్రజల కు వారధిగా నిలుస్తూ ఎన్నో రకాల సేవలందించారని బి ఆర్ఎస్ ప్రభుత్వాన్ని కూల్చేదాక నిరంతరం శ్రమించాడని కాంగ్రెస్ ప్రభుత్వం గెలుపు కొరకు కృషి చేశాడని తీన్మార్ మల్లన్న టీం జమ్మికుంట టౌన్ కోఆర్డినేటర్ పోతుల రాజమల్లు పేర్కొన్నారు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పత్రిక సమావేశంలో ఆయన మాట్లాడుతూ తీన్మార్ మల్లన్న చేసిన సేవలను గుర్తించి సీఎం రేవంత్ రెడ్డి గత వరంగల్ నల్గొండ ఖమ్మం జిల్లాల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ టికెట్ ప్రకటించి గెలిపించుకున్న ఆయనను సీఎం రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించబోయే మంత్రివర్గంలోకి సీఎం రేవంత్ రెడ్డి ఏఐసీసీ అధిష్టానం పరిశీలించి తీన్మార్ మల్లన్న కు స్థానం కల్పించాలని తీన్మార్ మల్లన్న టీం సొసైటీ జమ్మికుంట పట్టణ కోఆర్డినేటర్ పో తుల రాజమల్లు కోరారు

## చిన్న ,సన్నకారు,రైతులకే రైతుబంధు అమలుచేయాలి

ప్రజా గొంతుక ప్రతినిధి : శాయంపేట 03/07



హనుమకొండ జిల్లా శాయంపేట మండలంలో ఐదు ఎకరాలు కలిగిన వ్యవసాయ రైతులకు రైతుబంధును వర్తింపచేయాలని రైతులు వారి అభిప్రాయాలను తెలియజేశారు బుధవారం శాయంపేటలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన రైతుబంధు సేకరణ అభిప్రాయాలపై మహాజనసభను నిర్వహించారు ఎక్కువ శాతం రైతులు ఐదు ఎకరాల వరకు ఉన్న రైతులకే రైతుబంధును ఇవ్వాలని కోరారు అదేవిధంగా కౌలు రైతులను దృష్టిలో పెట్టుకుని రైతుబంధు వారికే వర్తింప చేయాలని కోరారు. గత ప్రభుత్వంలో ఇచ్చిన గుట్టలకు, ఖాళీగా ఉన్న భూములకు రైతుబంధును నిలిపివేయాలని సూచించారు సాగుబడి చేసే రైతు పొలాలకు మాత్రమే ఆ పథకాన్ని వర్తింపచేయాలని కోరారు కొంతమంది రైతులు 10 ఎకరాల వరకు రైతుబంధును కొనసాగించాలని కోరగా, రైతుల అభీష్టం మేరకు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తామని అధికారులు చెప్పారు. కార్యక్రమంలో డి ఏ ఓ రవీందర్ సింగ్, నోడల్ ఆఫీసర్ సోమశేఖర్,ఏవో గంగా జమున,సంఘ అధ్యక్షులు కుసుమ శరత్,ఉపాధ్యక్షులు తిరుపతిరెడ్డి,సీఈవో రాజమోహన్,పాలకవర్గ సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

## మిత్రుని కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన ఎస్ఎస్సి 2007-08 బ్యాచ్

ప్రజా గొంతుక/ కేసముద్రం/ జూలై /3



ఇటీవలే కేసముద్రం మండలానికి చెందిన కొంగరి సునీల్ మరణానికి బాధ తప్ప హృదయాలతో నివాళులర్పిస్తూ వారి ఎస్ఎస్సి బ్యాచ్ 2007-08 సంబంధించిన మిత్రులందరూ వారికి తోచిన ఆర్థిక సహాయం అందించి వారి కుటుంబానికి 20వేల రూపాయల ఆర్థిక సహాయం అందించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిడం జరిగింది. ఈ కార్యక్రమంలో 10వ తరగతి విద్యార్థులు జలంపల్లి సుధాకర్ గూగులోత్ శివ .బచ్చల భాస్కర్ .తండా మహేష్. పానుగంటి విష్ణువర్ధన్. ఎనిగా శ్రీకాంత్ .కొమ్ము భాస్కర్. కొండేటి కళాధర్.సింగంశెట్టిననిల్.చీపురు ఏకాంబరం.మంద ప్రశాంత్.అంగోత్ శ్రీను .కొండ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు

# పెద్దమ్మ తల్లి బోనాలు ఘనంగా నిర్వహించిన ముదిరాజ్ కులస్తులు



ప్రజా గొంతుక ప్రతినిధి : శాయంపేట 03/07

హనుమకొండ జిల్లా శాయంపేట మండలం పత్తిపాక గ్రామంలో ముదిరాజ్ కులస్తులు ఘనంగా పెద్దమ్మ తల్లి బోనాలు నిర్వహించారు ఈ సందర్భంగా మహిళలు బోనాలు ఎత్తుకొని ఊరేగింపుగా డిజె సౌండ్ లతో అంగరంగ వైభవంగా జరిపారు గ్రామంలోని ప్రజలంతా వాడి పంటలతో పిల్లాపాపలతో సంతోషంగా ఉండాలని పెద్దమ్మ తల్లి ఆశీస్సులు ఎప్పుడూ తమపై ఉండాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో కుల పెద్ద మనుషులు బోయిని సారంగపాణి, బోయిని కుమారస్వామి, బోయిని పైడి, కోడిమాల మహేందర్, పల్లెబోయిన కరుణాకర్, మరియు మహిళలు ముదిరాజ్ కులస్తులు అందరూ పాల్గొన్నారు సంతోషంగా

## ప్లాస్టిక్ రహిత సమాజం కోసం పాటుపడాలి..



ప్రజా గొంతుక న్యూస్/జమ్మికుంట టౌన్

జిల్లా ఉత్తమ సామాజిక కార్యకర్త నలుబల వేణుగోపాల్ పిలుపు.ప్లాస్టిక్ రహిత సమాజ%శీ% కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలని జిల్లా ఉత్తమ సామాజిక కార్యకర్త అవార్డు గ్రహీత నలుబాల వేణుగోపాల్ పిలుపునిచ్చారు. బుధవారం హుజూరాబాద్ పట్టణంలో అంతర్జాతీయ ప్లాస్టిక్ బ్యాగ్ రహిత దినోత్సవంను పురస్కరించుకొని ప్రతి ఒక్కరూ బట్ట సంచులను వాడాలని ఆయన పట్టణంలో పలుచోట్ల తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్లాస్టిక్ వాడకం వల్ల మన భవిష్యత్ తరాలు అనేక నష్టాలకు గురవుతారని అన్నారు. వారి భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని ప్లాస్టిక్ ను వాడడం ప్రజలు ఇప్పటికైనా క్రమక్రమంగా తగ్గించుకోవాలన్నారు. వాడిన ప్లాస్టిక్ ను భూమిపై పారవేయడం వల్ల అవి పూర్తిగా నాశనం కాకుండా ఉండి విష తుల్యమవుతున్నాయని, వాటి వల్ల రాబోయే తరాలకు ఇబ్బంది అవుతుందని తెలిపారు. ప్రభుత్వం సైతం భవిష్యత్ తరాల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ప్లాస్టిక్ నిషేధాన్ని పగడ్బందీగా అమలు పరచాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వం చట్టాలు మాత్రమే చేస్తే ప్లాస్టిక్ వాడటం వల్ల వచ్చే నష్టాలు అవగాహన లేని ప్రజలు పూర్తిగా వాటిని అమలు పరచరని అన్నారు. ప్రజలంతా తమ అవసరాల నిమిత్తం మార్కెట్కు వెళ్లిన వేరే ఇలాంటి పనులకు వెళ్లిన వెంట భక్త సంచలనే తీసుకువెళ్లి బట్టసంచులనే క్యారీ బ్యాగులుగా వాడాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సామాజిక అభిమానులు కారంకంటి రవీందర్, పోచంపల్లి రమేష్, నరెడ్ల వినోద్ రెడ్డి, ఆదిమూలం అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మీయపదవి విరమణ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య.



ప్రజా గొంతుక న్యూస్ /యాదాద్రి ఆత్మకూరు (యం)



పదవి ఉన్నాలేకున్నా ప్రజలతో మమేకమై ఉన్న వాళ్లను ప్రజలు ఆదరించి ప్రజా ప్రతినిధి చేస్తారని ఎంఎల్ఏ బీర్ల ఐలయ్య అన్నారుఎంపీపీ, జడ్పిటిసి,ఎంపీటీసీల పదవీకాలం పూర్తయిన వారిని పూలమాలలతో, శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా శాసనసభ్యులు ప్రభుత్వ విప్ బీర్లు ఐలయ్య గారు మాట్లాడుతూ, నాయకునికి అహంకారం ఉండకుండా ప్రజలతో మమేకమైన ఉండాలని అన్నారు. ప్రజలు ప్రజాప్రతినిధులను ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉంటారు అన్నారు. నాయకునిగా ఎదగాలంటే ప్రజా సమస్యలు ఎప్పుడు ముందుండి పని చేస్తే ప్రజలు ఎల్లవేళలా నాయకుని ఆదరిస్తారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీలు, జడ్పిటిసిలు, ఎంపీటీసీలు, గ్రామాల మాజీ సర్పంచ్లు, మండల ఆఫీస్ స్టాప్, ఈజీఎస్ స్టాప్, పంచాయతీ కార్యదర్శులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు , తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉపాధ్యాయులు వారి పిల్లలను ప్రైవేటు పాఠశాలలకు పంపించడం ఏమిటి??

. విద్యార్థుల భవిష్యత్తు గురించి ఆలోచించే ఉపాధ్యాయులే లేరు

వలిగొండ జులై 3 ప్రజా గొంతుక ప్రతినిధి



ప్రభుత్వ పాఠశాలల మీద పంతులకే నమ్మకం లేదట మండలంలో ఒక్క ఉపాధ్యాయుని పిల్లలు కూడా ప్రభుత్వ పాఠశాలలో చదివించడం లేదు ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులు విద్య చెప్పడం లేదనేది అర్థం చేసుకోవలసిన పరిస్థితి దాపురించింది మరి ప్రభుత్వ ఉద్యోగులు లక్షల లక్షల జీతాలు తీసుకుంటూ. వారి పిల్లల నేము ప్రైవేట్ స్కూలు చేర్పించడం వారు ఉద్యోగం ఎక్కడ చేసినా హైదరాబాదు నుండి వచ్చి పోవడం స్కూలుకు రాగానే సెల్ఫోన్లు మాట్లాడడం విద్యార్థులకు పాఠాలు బోధించకపోవడం నాలుగు ఐదు తరగతులు చదివిన అ ఆ లు ఏబిసిడిలు రాకపోవడం మరి వీరి పర్యవేక్షణ పట్ల పై అధికారులు ఏం చేస్తున్నట్లు వీటన్నింటికీ ప్రధాన కారణం పర్యవేక్షణ లోపం చదువు సారెడు బల్పాలు మూరెడు అన్నట్లుగా ప్రభుత్వ పాఠశాలల పరిస్థితి ఏర్పడింది ఉపాధ్యాయులు సమయపాలన పాటించకపోవడం ఇష్టాను రాజ్యాంగ వ్యవహరించడం మమ్మల్ని ఎవరు అడుగుతారులే అనే ధీమా ఉండడం కిందిస్థాయి నుంచి పై స్థాయి దాకా మామూలు ముట్టడం ఇవన్నీ మామూలే అని సాధారణంగా ప్రజలు చర్చించుకోవడం జరుగుతుంది విద్యా వ్యవస్థ మారాలి అంటే ప్రభుత్వ పాఠశాలలో చదివి ప్రతి విద్యార్థి ప్రభుత్వ ఉద్యోగాలు పొందిన తల్లిదండ్రుల పిల్లలయి ఉండాలి అప్పుడు సామాన్యమైన ప్రజల్లో కూడా ప్రభుత్వ పాఠశాలల పైన నమ్మకం ఉంటుంది నేటికీ కొన్ని గ్రామాలలో ఉపాధ్యాయులు రియల్ ఎస్టేట్ వ్యాపారంలో మునిగి తేలుతున్నారు వలిగొండ మండలంలో దాదాపుగా విద్యావ్యవస్థ మారాలి అంటే కచ్చితంగా పర్యవేక్షణ ఉండాలి. నేటికీ కొన్ని పాఠశాలలో ఉపాధ్యాయులు ఇప్పటివరకు విధులకు హాజరు కాకపోవడం బదిలీ అయినా కానీ జైన్ కాకపోవడం అందుకే పేద ప్రజలు కూడా పేద ప్రజలు కూడా ప్రభుత్వ పాఠశాలలపై నమ్మకం పోయి ప్రైవేటు పాఠశాలలకు పంపించడం కొసమెరుపు

## ఎంపీపీల ఆత్మీయ సన్మాన సభ.



సభలో ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే పల్లా

ప్రజా గొంతుక న్యూస్//నర్మెట

జనగామ జిల్లా నర్మెట మండలం స్థానిక ఉషశ్రీ మండల సమైక్య మహిళ భవనములో ఏర్పాటుచేసిన మండల పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గ సభ్యుల పదవీకాలం పూర్తి అయిన సందర్భంగా, జనగామ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంపీటీసీలకు ఎంపీపీకి ఐదు సంవత్సరాల పదవి కాలం పూర్తయిన సందర్భంగా శుభాకాంక్షలు తెలిపి రాజకీయంగా ఎన్నో ఒడిదుడులను ఎదుర్కొంటూ ప్రజల చేత ప్రత్యక్షంగా ఎన్నుకోబడి ప్రజలకు సేవ చేయడం గొప్ప వరం అన్నారు. ఈ సందర్భంగా ఎంపీపీ తేజావద్ గోవర్ధన్ నాయక్ జడ్పిటిసి శ్రీనివాస్ నాయక్ ఎంపీటీసీలు మాజీ సర్పంచులు అధికారులు ఎంపీడీవో అరవింద్ చౌదరి స్పెషల్ ఆఫీసర్ లు కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.



## ములుగు ఏరియా ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన :: జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి.శ్రీజ

ప్రజాగొంతుక న్యూస్ ప్రతినిధి: కె అనిల్ కుమార్, ములుగు.



ములుగు జులై 3 :ఏరియా ఆసుపత్రి కి వచ్చే గర్భిణీ స్త్రీల పై ప్రత్యేక దృష్టి పెట్టాలని, ఆసుపత్రి లోని ఇన్ వార్డ్ పేషంట్ లకు , చిన్నారులకు పౌష్టిక ఆహారాన్ని అందించా లని , పరిసరాలు పరిశు భ్రంగా ఉండే విధంగా చూడాలని జిల్లా అదనపు కలెక్టర్ వైద్య సిబ్బందికి ఆదేశించారు. బుధవారం జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి.శ్రీజ ములుగు జిల్లా కేంద్రం లోని ఏరియా ఆసుపత్రిని ఆకస్మి కంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా టి హబ్ కేంద్రాన్ని , ఆసుపత్రి పరిస రాలను , సిబ్బంది రిజిస్టర్ ను , వంట గదిని , పేషంట్స్ వార్డ్ లను , శానిటేషన్ పనులను , చిన్న పిల్లల వార్డులను, క్షుణ్ణంగా పరిశీలించారు. అదనపు కలెక్టర్ మాట్లాడుతూ వైద్య సేవల కోసం వచ్చే గర్భిణీ స్త్రీలకోసం కుర్చీలు అందుబా టులో ఉంచాలని , ఇన్ వార్డ్ పేషంట్ లకు చిన్నారులకు పౌష్టిక ఆహారం అధించాలని అధికారులను ఆదేశించారు . నవజాత శిశు వుల కోసం ఇంక్యూబెటర్స్ అందుబాటులో ఉంచుకోవాలని , వైద్యులు సమయపాలన పాటించాలని సూచించారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి , విధులలో , శానిటేషన్ లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చ రించారు. ఈ కార్యక్రమం లో జిల్లా ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ జగదీశ్వర్ , ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు

## వికలాంగులు హక్కుల కోసం పోరాటానికి సిద్ధం కావాలి



చెన్నకేశవులు మహాజన్ ఎమ్మార్పీఎస్ వనపర్తి జిల్లా అధ్యక్షులు

ప్రజా గొంతుక వనపర్తి జిల్లా

వికలాంగులు హక్కుల కోసం మరో పోరాటానికి సిద్ధం కావాలి కేబినెట్ సమావేశంలోనే ఇచ్చిన హామీకి కట్టుబడి ముఖ్యమంత్రి వికలాంగుల పింఛన్లు 6000 లకు పెంచాలి కొమ్ము చెన్నకేశవులు మహాజన్ ఎమ్మార్పీఎస్ వనపర్తి జిల్లా అధ్యక్షులు రేవంత్ రెడ్డి వికలాంగులకు అన్యాయం చేసుడు మానాలి. వికలాంగుల సమస్యను పట్టించుకోకపోతే కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్తాం. మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు వనపర్తి జిల్లా కేంద్రంలో పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలో వికలాంగుల సమావేశం లో గంధం గట్టయ్య మాదిగ ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల సమన్వయకర్త మాట్లాడుతూ.. వికలాంగుల హక్కులు, సంక్షేమం, సమస్యల పరిష్కారం కోసం, 6000/– వేల ఫించన్ సాధన కోసం, వికలాంగులకు ఇచ్చిన హామీలను తక్షణమే నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ వి హెచ్ పి ఎస్ వనపర్తి జిల్లా సదస్సును ఏర్పాటు చేయాలని కోరారు నూతన కమిటీల నిర్మాణాలు, గ్రామ స్థాయిలో వికలాంగుల ఉద్యమాన్ని బలోపేతం చేయడం, వారి హక్కుల సాధన కోసం మరో పోరాటానికి సిద్ధం చేయడానికి తీసుకోవాల్సిన కార్యాచరణపై చర్చించడం జరిగింది

జిల్లా వికలాంగుల విభాగాన్ని సమన్వయం చేయడం కోసం గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు నూతన కమిటీలను నిర్మించడం కోసం సమన్వయ కమిటీని నియమించి జూలై 05న వికలాంగులకు 6000 వేలు వృద్ధులు వితంతువులు ఒంటరి మహిళలు బీడీ కార్మికులు గీత కార్మికులకు 4000 పింఛను సాధనకై జిల్లా కమిటి ఆధ్వర్యంలో కలెక్టర్ ముందు మహాధర్నా కార్యక్రమం ఉంటుందని జయప్రదంచేయాలనిపిలుపుచ్చారు. జిల్లాలోని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి జులై 7న ఎమ్మార్పీఎస్ 30 ఏండ్ల ఆవిర్భావ దినోత్సవ "కవాతు"గ్రామ గ్రామాన దండోరా జెండా ఆవిష్కరణలు విజయవంతం కోసం అన్ని వర్గాల ప్రజలు ను భాగస్వామ్యం కావాలని నిర్ణయించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో ప్రభాకర్ శెట్టి వికలాంగుల హక్కుల పోరాట సమితి వనపర్తి జిల్లా కన్వీనర్ గంధం కృష్ణయ్య వి హెచ్ పి ఎస్ వనపర్తి జిల్లా నాయకులు గంధం లక్ష్మయ్య వి హెచ్ పి ఎస్ వనపర్తి జిల్లా సీనియర్ నాయకులు కుశ కుమార్ శెట్టి వి హెచ్ పి ఎస్ నాయకులు నాగరాజు కురుమూర్తి తదితరులు పాల్గొన్నారు

## ఐదు పంచాయతీలను కాదు.. ఏడు మండలాలను తెలంగాణకు ఇవ్వాలి



పినపాక మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు



ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం: భద్రాచలం అభివృద్ధికి ఆంధ్రాలో కలిపిన ఐదు పంచాయతీలనే కాకుండా ఆంధ్ర లో కలిపిన ఏడు మండలాలను కూడా తెలంగాణకు ఇవ్వాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, పినపాక మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు డిమాండ్ చేశారు. 6వ తేదీన జరగబోయే ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశంలో ఈ అంశంపై చర్చించి ఆ దిశగా కృషి చేయాలని, లేదంటే భద్రాచల ప్రాంత ప్రజలు పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపట్టేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. బుధవారం దుమ్ముగూడెం మండలంలోని నడికుడి వివిఆర్ ఫంక్షన్ హాల్ నందు నిర్వహించినబిఆర్ఎస్ పార్టీ భద్రాచల నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల గుండెల్లో బిఆర్ఎస్ చిరస్థాయిగా నిలిచిపోతుందని, పార్టీ 2014 నుండి 2024 వరకు 10 సంవత్సరాల కాలంలో అనేక ప్రజా సమస్యలను తీర్చడంలో వెనుకడుగు వేయకుండా అభివృద్ధిలో ప్రపంచంతో పోటీపడి సంక్షేమ పాలన అందించిన ఘనత కెసిఆర్ కు దక్కుతుందని అన్నారు. అబద్దాల పునాదుల మీద ఏర్పడ్డ ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని మసిపూసి మారేడుకాయలు చేసి ప్రజల్ని మోసం చేసి అధికారంలోకి వచ్చిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. ఈ ప్రభుత్వ పాలన ప్రజా పాలన అని కాంగ్రెస్ పార్టీ అంటుందని... కానీ ఇది ప్రజా పాలన కాదు రాక్షస పాలన అని ప్రజలు అంటున్నారని, అందుకు ఉపముఖ్యమంత్రి నియోజకవర్గంలో ఇటీవల కాలంలో చోటు చేసుకున్న రైతు ఆత్మహత్యే నిదర్శనమని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 100 రోజుల్లో హామీల అమలు అన్నమాట గాలికే పోయిందని, స్థానిక సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి, కెసిఆర్ సారధ్యంలో ప్రశ్నించడం కోసం ప్రభుత్వంపై పోరాడుతూ, ప్రత్యేక కార్యచరణతో సమస్యల పరిష్కారం దిశగా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొస్తామని అన్నారు. అదేవిధంగా గ్రామ, మండల స్థాయి నుండి దశలవారీగా టిఆర్ఎస్ పార్టీకి పునర్ వైభవం తీసుకొచ్చే విధంగా కృషి చేస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు. భద్రాచలంలో ప్రధాన సమస్యగా పరిగణించి కరకట్ట నిర్మాణానికి ఆనాటి బిఆర్ఎస్ ప్రభుత్వం శంకుస్థాపన చేయగా, ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో కరకట్ట నిర్మాణ పనులు నత్తనడకన సాగుతున్నాయని ఆరోపించారు. అదేవిధంగా రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు ధైర్యంగా పోరాడాలని, బలమైన అభ్యర్థులను బరిలోకి దింపి వారి గెలుపునకు కృషి చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మానే రామకృష్ణ, రావులపల్లి రాంప్రసాద్, ఎంపీపీ రేసు లక్ష్మి, దుమ్ముగూడెం మండల అధ్యక్షులు అన్నే సత్యనారాయణ మూర్తి, చర్ల, వెంకటాపురం, వాజేడు మండలాల అధ్యక్షులు దుమ్ముగూడెం బిఆర్ఎస్ పార్టీ మండల కార్యదర్శి కనితి రాముడు, ఉపాధ్యక్షులు తునికి కామేష్, అధికార ప్రతినిధి ఎండి జానీ పాషా, సోషల్ మీడియా ఇన్చార్జి, దామెర్ల శ్రీనివాసరావు, సీనియర్ నాయకులు కొత్తూరు సీతారామారావు, అల్లాడి వెంకటేష్, మోతుకూరి శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## కూరగాయల మార్కెట్ ను సందర్శించిన మాజీ మంత్రి సబితాఇంద్రరెడ్డి







బిజెఆర్ భవన్ మరమ్మత్తులు వెంటనే జరగాలి సబితాఇంద్రారెడ్డి

ప్రజాగొంతుక//ప్రతినిధి//మహేశ్వరం//జులై 03 (చిక్కిరి శ్రీకాంత్)

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం రైతు బజార్ కూరగాయల మార్కెట్ ను (బిజెర్ ) భవన్ దగ్గర సందర్శించిన మాజీ మంత్రి, మహేశ్వరం నియోజకవర్గం శాసనసభ్యురాలు సబితా ఇంద్రా రెడ్డి మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని సరూర్నగర్ డివిజన్ రైతు బజార్ (బిజెర్ భవన్ ) దగ్గర కూరగాయల మార్కెట్ లో విక్రయిదారుల మరియు వినియోగదారుల సమస్యలను తెలుసుకొనుటకు సందర్శించిన మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గ శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి ,.. ఈ సందర్భంగా రైతుబజార్ మార్కెట్ లో (బిజెర్ భవన్) దగ్గర విక్రయదారులు మరియు వినియోగదారుల సమస్యలను వారు ఎదుర్కొంటున్న ఇబ్బందులను అడిగి తెలుసుకొని,.. రైతుబజార్ సిబ్బందికి పలు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గ శాసనసభ్యురాలు సబితాఇంద్రారెడ్డి మాట్లాడుతూ (బిజెర్) భవన్ అభివృద్ధి కోసం సంబంధంచిన మరమత్తులు, దానికి సంబంధిచిన పనులు వెంటనే జరిగేలా చూస్తానని (బిజెర్ భవన్) అభివృద్ధి లోకి తెచ్చి ప్రజలకు అందుబాటులో తీసుకువస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సరూర్నగర్ డివిజన్ మరియు ఆర్కే పురం డివిజన్ కు సంబంధించిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు

## జర్నలిస్ట్ విష్ణువర్ధన్ రెడ్డి మృతి దిగ్భ్రాంతి ని కలిగించింది



హుజురాబాద్ నియోజవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి వొడితల ప్రణవ్

ప్రజా గొంతుక న్యూస్/ జమ్మికుంట టౌన్

హుజురాబాద్ నియోజకవర్గానికి చెందిన సీనియర్ పాత్రికేయులు పత్తి విష్ణువర్ధన్ రెడ్డి గుండెపోటుతో ఇటీవల ఆకస్మికంగా మృతి చెందడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు టి పి సి సి సభ్యులు పత్తి కృష్ణారెడ్డి కి విష్ణువర్ధన్ రెడ్డి స్వయాన సోదరుడు. ఈ విషయం తెలుసుకున్న హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ బుధవారం జమ్మికుంట పట్టణంలోని కృష్ణారెడ్డి నివాసానికి చేరుకొని మృతుడు పత్తి విష్ణువర్ధన్ రెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం పత్తి కృష్ణారెడ్డి కి తన ప్రగాఢ సానుభూతిని తెలుపుతూ విష్ణువర్ధన్ రెడ్డి మృతి ఆ కుటుంబానికి తీరని లోటు అని మీ కుటుంబ సభ్యులకు అండగా ఉంటానని ధైర్యంగా ఉండాలని వారికి తెలిపారు. అతి చిన్న వయసులోనే గుండెపోటు రావడం బాధాకరమని విష్ణువర్ధన్ రెడ్డి భౌతికంగా మన మధ్య లేనప్పటికీ ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతున్ని మనస్ఫూర్తిగా ప్రార్థిస్తు న్నట్లు ప్రణవ్ తెలిపారు. వొడితల ప్రణవ్ వెంట కాంగ్రెస్ నాయకులుపొన్నగంటి మల్లయ్య, గూడెపు సారంగా పాణి, మోలుగురి సదానందం, దేశిని కోటి, పూదరి రేణిక శివ, సాయిని రవి,శ్రీపతి నరేష్, బొంగొని వీరన్న, దిడ్డి రాము,సదానందం,రావికంటి రాజు, సుంకరి రమేష్,సొల్లు బాబు ,కొల్లూరి కిరణ్,రామరావు,రాజశ్వేర్ రావు, సలీం ,ముద్ధమల రవి, పర్లపల్లి నాగరాజు, అన్నం ప్రవీణ్, కార్యకర్తలు వున్నారు.

## లంబాడీలకు మంత్రి పదవి ఇవ్వాలి.. సేవాలాల్ సేన రాష్ట్ర అధ్యక్షుడు ఆంబోతు రాంబాబు నాయక్



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి// సేవాలాల్ సేన రాష్ట్ర కార్యాలయం సరూర్ నగర్ లో ఏర్పాటైన మీడియా సమావేశంలో సేవాలాల్ సేన రాష్ట్ర అధ్యక్షుడు ఆంగోతు రాంబాబు నాయక్ మాట్లాడుతూ..ఈ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి దాదాపుగా ఏడు నెలలు కావస్తున్న లంబాడి ప్రజలకు మంత్రి పదవి ఇవ్వకుండా రేవంత్ రెడ్డి ప్రభుత్వం అడ్డుపడుతుందన్న అంశము స్పష్టంగా కనిపిస్తుందని అన్నారు..రేపు జరిగే క్యాబినెట్ విస్తరణలలో లంబాడి ప్రజాప్రతినిధులుగా గెలిచినా వారికి గౌరవించి మంత్రి పదవి ఇవ్వాలని డిమాండ్ చేశారు..మంత్రి పదవికాని ఎమ్మెల్సీ పదవీ ఇవ్వకపోవడం లంబాడి ప్రజలకు అవమానించడమే అవుతుందని స్పష్టంగా కనబడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.. ఎన్నికల ముందు పుటకొక మాయమాటలు చెప్పి లంబాడి ప్రజలకు మోసం చేశారని చెప్పారు.. ఎన్నికల ముందు ఎస్సీ,ఎస్టీ డిక్లరేషన్ సభ పెట్టి ఇచ్చిన వాగ్దానాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు...గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వం 10శాతం రిజర్వేషన్ (జీవో నెంబర్ 33) కల్పిస్తే ఈ ప్రభుత్వంలో కొంతమంది పని పాట లేని వ్యక్తులు కోర్టుకెక్కటం హాస్యాస్పదాంగా ఉందని చెప్పారు.. ఈ రాష్ట్రంలో ప్రత్యేక ఎస్టీ కమిషన్ ను ప్రభుత్వం వెంటనే ఏర్పాటుచేసి ఎస్సీ,ఎస్టీ ప్రజలకు న్యాయం చేయాలని కోరారు..కాంగ్రెస్ ప్రభుత్వం పరిపాలిస్తున్న కర్ణాటక రాష్ట్రం తరహా తెలంగాణ రాష్ట్రంలో తండా అభివృద్ధి బోర్డ్ ను ఏర్పాటు చేయాలనీ డిమాండ్ చేశారు...ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు రఘురాం రాథోడ్, వడ్త్య రేఖ్య నాయక్, భీంలాల్ పవార్, పరశురాం నాయక్, బలరాం నాయక్, గణేష్ నాయక్, పరమేష్, వినోద్ నాయక్ లు తదితరులు పాల్గొన్నారు...

# పదవి విరమణ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి





వలిగొండ జులై 3 ప్రజా గొంతుక ప్రతినిధి

మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన ఎంపీపీ ఎంపీటీసీల. పదవి విరమణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భువనగిరి ఎమ్మెల్యే కుంభం.అనిల్ కుమార్ రెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి. ఎంపీపీ నూతి రమేష్ జడ్పిటిసి వాకిటి పద్మా అనంతరెడ్డి. వైస్ ఎంపీపీ బాతరాజు ఉమా బాల్ నరసింహ వలిగొండ తాజా మాజీ సర్పంచ్ బోళ్ల లలితా శ్రీనివాస్ ఎంపీటీసీలు నాయకులు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి కంకల కిష్టయ్య గరిసే రవి. పలుసం సతీష్ గౌడ్. కీసర్ల మహేందర్ రెడ్డి. ఉపేందర్ బోస్ పబ్బు. చిలుకూరి సత్తిరెడ్డి. తదితరులు పాల్గొన్నారు

## ఎంపీపీ, జడ్పీటీసీల ఆత్మీయపదవి విరమణ

ముఖ్య అతిథులుగా పాల్గొన్న పరిగి ఎమ్మెల్యే రాంమ్మోహన్ రెడ్డి



కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ, జడ్పిటిసి,ఎంపీటీసీల పదవీకాలం పూర్తయిన వారిని పూలమాలలతో, శాలువాలతో పరిగి ఎమ్మెల్యే రాంమ్మోహన్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ రాజకీయ రంగంలో నాయకునికి అహంకారం ఉండకుండా ప్రజలతో మమేకమైన ఎల్లప్పుడూ కలిసి ఉండాలని అన్నారు. ప్రజలు ప్రజా ప్రతినిధులను ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉంటారని అన్నారు.నాయకునిగా ఎదగాలంటే ప్రజా సమస్యలు ఎప్పుడు ముందుండి పని చేస్తే ప్రజలు ఎల్లవేళలా నాయకుని ఆదరిస్తారని అన్నారు.ప్రజా ప్రతినిధులుగా ఉన్నన్ని రోజులలో మీరు గ్రామాలకు చేసిన సేవలు మరువలేనివని కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ,జడ్పిటిసి,ఎంపీటీసీలు,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు,గ్రామాల మాజీ సర్పంచ్లు,మండల ఆఫీస్ స్టాప్,ఈజీఎస్ స్టాప్, పంచాయతీ కార్యదర్శులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## కాకతీయప్రైవేటుపాఠశాలలోనోటుబుక్కులుపట్టుకున్న ఏబీవీపి,విద్యార్థులు...



పుస్తకాలు ఉన్న గదిని సీజ్ చేసిన మండల విద్యాశాఖ అధికారి.
ప్రజా గొంతుక న్యూస్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ గద్వాల జిల్లా.

జోగులాంబగద్వాలజిల్లాకేంద్రంలోకాకతీయప్రైవేట్,పాఠశాలలోఅక్రమంగానోటుబుక్కులు స్కూలు యూనిఫామ్స్ నిల్వ ఉంచారన్నసమాచారంతో ఏబీవీపీ విద్యార్థులు పాఠశాలను తనిఖీ చేయగా ఒక రూమ్ లో గదిలో నిబంధనలకు విరుద్ధంగా నోట్ బుక్స్ ఉన్నాయని గుర్తించి మండల విద్యాశాఖ అధికారికి సమాచారం ఇవ్వగా వారు అక్కడికి చేరుకొని,కాకతీయపాఠశాలలో ఒక గదిలో నిల్వ ఉంచిననోట్,బుక్కులను పరిశీలించి నిబంధనల కు విరుద్ధంగాబుక్స్ఉన్న గదినిసీజ్,చేయడంజరిగింది.జిల్లాలోప్రైవేట్,పాఠశాలల్లో నిబంధనలకు విరుద్ధంగా నోట్ బుక్స్, యూనిఫార్మ్స్ ఇతర సామాగ్రి విద్యార్థులకు అమ్మినట్లయితే కఠిన చర్యలుతప్పవనిమండల విద్యాశాఖ అధికారి హెచ్చరించారు.ఈకార్యక్రమంలోఏబీవీపీ విద్యార్థి నాయకులు తదితరులు పాల్గొన్నారు



## పాఠశాల మైదానాన్ని పరిశీలించిన, మున్సిపల్ చైర్మన్ చిన్న దేవన్న.



ప్రధానోపాధ్యాయులు రాము దయాల్.
ప్రజా గొంతుక న్యూస్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ గద్వాల జిల్లా.

జోగులాంబగద్వాలజిల్లా ఐజ పట్టణంలోని జిల్లా పరిషత్,హైస్కూల్(బాలుర )పాఠశాలప్రధానోపాధ్యాయులు రాము దయాల్ ఆధ్వర్యంలో, పాఠశాల మైదానంలో వర్షం నీరు (నిలువ) ఉండకుండా మట్టితో లెవెల్లింగ్ చేసి, మొరం నింపుటకుమైదానాన్ని,పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్మన్ చిన్నదేవన్న,ఏఈ గోపాల్.ఈకార్యక్రమంలోఉపాధ్యాయులు,రాజేశ్వర్ రెడ్డీ, భాస్కర్, ప్రభుదాస్, లక్ష్మన్న,తిమ్మప్ప.వెంకట్,స్వామీ,లక్ష్మీనారాయణ,తదితరులుపాల్గొన్నారు.





# విద్యాసంస్థల బందుకు కెవిపిఎస్ సంపూర్ణ మద్దతు. కొండేటి శ్రీను

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి //నల్లగొండ జిల్లా//




నీట్ పరీక్షను రద్దు చేసి, తిరిగి పరీక్షను నిర్వహించాలని, లీకేజీపై సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని, రాష్ట్రాలకే పరీక్షలు నిర్వహించుకునే అధికారం కల్పించాలనే పలు డిమాండ్లతో విద్యార్థి, యువజన సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ ఇచ్చిన దేశవ్యాప్త విద్యా సంస్థల బంద్ కు కెవీపీయస్ నల్లగొండ జిల్లా కమిటీ సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నదని కులవ్యవక్ష వ్యతిరేక పోరాట సంఘం కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు కొండేటి శ్రీను అన్నారు. నీట్ ప్రవేశ పరీక్షల్లో జరిగిన అవకతవకల వల్ల 24 లక్షల మంది విద్యార్థులు నష్టపోయి తీవ్ర ఆందోళనలో ఉన్నారని,ఉన్నత చదువులకోసం నిర్వహిస్తున్న ప్రవేశ పరీక్షలు నిర్వహించడంలో ఎన్డీఏ ప్రభుత్వం గతం నుండి తీవ్రంగా విఫలమవుతున్నదని విమర్శించారు. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీని రద్దు చేయాలని, గతంలో మాదిరిగానే మెడికల్ అడ్మిషన్లు ఆయా రాష్ట్ర ప్రభుత్వాలే చేపట్టేందుకు కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు అనుమతివ్వాలని దేశ వ్యాపితంగా పెద్ద ఎత్తున నిరసనలు జరుగుతున్నాయని, విద్యార్థుల ఆందోళనలపై ఉ క్కుపాదం మోపుతున్నారే తప్ప బాధితులకు న్యాయం చేయడంలో కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నదని ఎద్దేవా చేశారు. విద్యార్థులకు ఇంత నష్టం వాటిల్లుతున్నా, తెలంగాణ రాష్ట్రం నుండి కేంద్ర మంత్రులుగా ఉన్న కిషన్ రెడ్డి బండి సంజయ్ లు, బీజేపీ ఎంపీలు, శాసనసభ్యులు నోరు మెదపకపోవడం శోచనీయమని,ఈ నేపథ్యంలో విద్యా సంస్థల బంద్ ను బలపర్చడంతో పాటు, విద్యార్థులు, యువతీ యువకులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని దీనిని జయప్రదం చేయాలని కెవిపిఎస్ కోరుతున్నాము.

# నేడే విద్యాసంస్థల తెలంగాణ బంద్

ప్రజా గొంతుక న్యూస్ // భీమాదేవరపల్లి



హనుమకొండ ఎన్ ఎస్ యు ఐ ఆధ్వర్యంలో విద్యాసంస్థల భారత్ బంద్ ను విజయవంతం చేయాల్సిందిగ హనుమకొండ జిల్లా ఎన్ ఎస్ యు ఐ ప్రధాన కార్యదర్శి మాడుగుల చింటూ మాట్లాడుతూ... నీట్ పరీక్షలో జరిగిన అవకతవకల పై భారతదేశ వ్యాప్తంగా విద్యార్థి, యువజన సంఘాల నేతలు ( ఎన్ ఎస్ యూ ఐ - ఎస్ ఎఫ్ ఐ - ఏఐఎస్ఎఫ్ - పిడియూ ఎస్ )తెలంగాణ స్టేట్ ఎన్ ఎస్ యు ఐ ప్రెసిడెంట్ వెంకట్ బల్మూరి అన్న ఆదేశాల మేరకులి రేపు భారత్ బంద్ కి అన్ని పక్షాలు కలిసి పిలుపునిచ్చాయి.బిలి భీమదేవరపల్లి మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలు భారత్ బంద్ నిర్వహించి విజయవంతం చేయగలరని ఎన్ ఎస్ యు ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి మాడుగుల చింటూ విజ్ఞప్తి చేశారు భీమదేవరపల్లి మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు విద్యా సంస్థల యాజమాన్యాలు ఈ బంద్ కు సహకరించి విజయవంతం చేయగలరుబివిద్యా సంస్థలు అన్ని కేజీ టూ పీజీ వరకు సహకరించాలి...బినీట్ పరీక్ష రాసిన 24 లక్షల మంది తరుపున నిలబడి పోరాటం చేద్దాం..లి ఈ బంద్ లో విద్యార్థినీ విద్యార్థులు ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొని విజయవంతం చేయగలరు

## లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడిన గోపాల్పేట తాసిల్దార్ ఎస్ శ్రీనివాసులు......

ప్రజా గొంతుక వనపర్తి జిల్లా జులై 3



వనపర్తి జిల్లా గోపాలపేట మండలం జింకల బీడు తాండాకు చెందిన మూడవత్ పాండు అనే వ్యక్తి దగ్గర బుధవారం సాయంత్రం 8 వేల రూపాయలు లంచం తీసుకుంటూ తాసిల్దార్ ఎస్ శ్రీనివాసులు ఏసీబీ అధికారులకు పట్టుబడ్డాడు. మూడవత్ పాండు తన భార్య పేరున ఉన్న వ్యవసాయ పొలాన్ని నాలా కన్వర్షన్ కోసం దరఖాస్తు చేసుకోగా తాసిల్దార్ 8 వేల రూపాయలను ఇవ్వాలని డిమాండ్ చేశాడు. బాధితుడు ఏసీబీ అధికారులను ఆశ్రయించడంతో బుధవారం తాసిల్దార్ కార్యాలయంలో నేరుగా తాసిల్దార్ కు బాధితుడు లంచం ఇస్తుండగా ముందస్తుగా పథకం ప్రకారం వలపనిన అధికారులు తాసిల్దార్ శ్రీనివాసులను రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు అతన్ని అరెస్టు చేశారు.

## టీ స్టాల్ ప్రారంభించిన బృంగి ఆనంద్ కుమార్ గారు



కల్వకుర్తి నియోజకవర్గం (ప్రజా గొంతుక ప్రతినిధి బివి పార్థు)

కల్వకుర్తి పట్టణంలోని హైదరాబాద్ చౌరస్తాలో జిల్లెల్ల గ్రామానికి చెందిన యువకులు ఎముక మహేష్ మరియు ఎముక మదు లు ఏర్పాటుచేసిన మిస్టర్ టీ స్టాల్ ను మాజీ సర్పంచ్ జిల్లెల్ల రాములు తో కలిసి ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు ఈ సందర్భంగా ఆనంద్ కుమార్ మాట్లాడుతూ యువకులు స్వశక్తితో ఏదో ఒక వ్యాపారం చేసుకుని రాణించాలని ఆర్థికంగా ఎదగాలని కోరుతూ టీ స్టాల్ ఏర్పాటు చేసిన వారికి బృంగి ఆనంద్ కుమార్ అభినందనలు తెలిపారు.అనంతరం ముఖ్య అతిథులను నిర్వాహకులను సన్మానించారు.కార్యక్రమంలో కౌన్సిలర్ గోరేటి శ్రీనివాస్ సాక్షి రవి గౌడ్ ,%ూఅఎ% శ్రీనివాస్ గౌడ్, ఎముక మహేష్ ,రాము ,శ్రీను,జిల్లెల రాములు, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



# బిజెపి నాయకుడికి ఘన నివాళులు

ప్రజా గొంతుక న్యూస్/ పెద్దపల్లి

బీజేపీ సీనియర్ నాయకులు పిన్నిటి రాజు ఇటీవల అకాలంగా మృతి చెందగా బుధవారం రోజున బీజేపీ పెద్దపల్లి జిల్లా ఆఫీస్ లో వారి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి, నివాళులర్పించిన బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యల ప్రదీప్ , జిల్లా అధ్యక్షులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, బీజేపీ పార్టీ కోసం అనేక సంవత్సరాలు అహర్నిశలు కృషి చేశాడని ,వారి లేని లోటు తీరదని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఘనంగా అనగాష్టమి వ్రతం వేడుకలు .

ప్రజా గొంతుక న్యూస్/సుల్తానాబాద్



సుల్తానాబాద్ పట్టణంలోని ఆర్యవైశ్య భవన్లో బుధవారం అనఘాష్టమి అనఘా దేవి దత్తావ్రతం వేడుకలు ఘనంగా నిర్వహించారు. యంసాని లావణ్య సంపత్ దంపతుల ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో పెద్ద ఎత్తున దంపతులు, భక్తులు పాల్గొన్నారు. పూజారి వేనగందుల వేణుగోపాల శర్మ దంపతులు పూజ చేయించారు. తీర్థ ప్రసాదాల అనంతరం, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కొమురవెల్లి భాస్కర్, వాసవి మాత దేవాలయం చైర్మన్ చకిలం మారుతి, మాడూరి సందీప్, తొనుపునూరి రంజిత్, కాసం సత్యనారాయణ, సముద్రాల శంకర్ లింగం, వోల్లాల రాజు, తొడుపునూరి విజేందర్. పలువురు ఆర్యవైశ్య సంఘం మహిళలు ,సుల్తానాబాద్ పట్టణంతో పాటు మండలంలోని పలు గ్రామాల నుండి ఆర్యవైశ్య సంఘం నాయకులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేశాం:: జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్  బడే నాగజ్యోతి.

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి: కె అనిల్ కుమార్, ములుగు.




ములుగు జులై 3: ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పని చేశామని జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్  బడే నాగజ్యోతి అన్నారు.

బుదవారం జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయ సమావేశ మందిరం లో నిర్వహించిన జెడ్పీ సర్వసభ్య సమావేశంలో జెడ్పీ చైర్మన్  బడే నాగజ్యోతి, భద్రాచలం శాసనసభ్యులు తెల్లం  వెంకట్రావు, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి.శ్రీజ, లతో పాల్గొన్నారు.

జెడ్పీ సర్వసభ్య సమావేశంలో వ్యవసాయ, ఉద్యానవన శాఖ,

జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ, విద్యాశాఖ, విద్యుత్తు శాఖ, జిల్లా పంచాయతీ శాఖ లపై ప్రధానంగా చర్చించారు. సంబంధిత జిల్లా అధికారులు ఆయా శాఖలలో నిర్వహిస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల వివరాలను సర్వసభ్య సమావేశంలో తెలియజేశారు.

వ్యవసాయ శాఖపై చర్చ లో జిల్లా కలెక్టర్ రైతు బంధు అమలుపై అభిప్రాయాలు రైతు బంధు లిమిట్ ఎంతవరకు పెట్టాలి, ఇన్ కం ట్యాక్స్ చెల్లించే రైతుకు ఇవ్వాలా , వద్ద, పంట పండించే కౌలు రైతు కు ఇవ్వాలా, తదితర అభిప్రాయాలను తెలియ చేయాలని కోరారు.

అనంతరం జిల్లా పరిషత్ చైర్మన్ బడే నాగజ్యోతి మాట్లాడుతూ, జిల్లా  అధికా రులు సమన్వయం తో పని చేస్తూ, అభివృద్ధి తో ముందుకు పోవాలని అన్నారు.

అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేసినపట్టికి వైల్డ్ లైఫ్ అటవీ ప్రాంతం కారణంగా పనులు ఆలస్యం ఔతున్నా యని, వాటి పై కూడా అటవీ శాఖ అధికారులతో మాట్లాడి సమస్యలను పరిష్కరించాలని అన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి నిస్వార్ధంగా కృషి చేశామని, దీనికి అధికారులు సంపూర్ణంగా సహకారం అందించారని వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

జిల్లా ప్రజా పరిషత్ సమావే శంలో పాల్గొని ప్రజా సమస్య లను అధికారులు, ఎమ్మెల్యేలు, ఎంపీల దృష్టికి తీసుకుని వచ్చిన జిల్లా ప్రజా పరిషత్ సభ్యులకు, ఎంపీపీ అధ్యక్షు లకు జెడ్పీ చైర్మన్ కృతజ్ఞతలు తెలిపారు.

ఈ సందర్భంగా భద్రాచలం నియోజక వర్గం శాసన సభ సభ్యులు  తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ ములుగు జిల్లాలోని వాజేడు, వెంకటా పురం  రెండు మండలాలు భద్రాచలం నియోజకవర్గం లో ఉన్నాయని వాటిని అన్నివిధా లుగా అభివృద్ధి చేయడం జరుగుతుంది పేర్కొన్నారు.

ములుగు జిల్లా పరంగా ఐనా , నియోజక వర్గంలో పరంగా ఐనా రెండు మండలాలు ఈ మధ్య కాలం లోనే అభివృద్ధి చెందుతున్నాయని అన్నారు.

రైతు బంధు అమలు చేయడం లో ప్రభుత్వం ప్రజాభిప్రాయ సేకరణ చేస్తుందని ఈ సంద ర్భంగా  తమ అభిప్రాయాలను తెలియపరచాలని సూచించారు. రైతులందరికీ ప్రయోజనం చేకూరే విధంగా ప్రభుత్వం రైతుబందు పథకం ద్వారా  ఒక నిర్ణీత ఎకరాల విస్తీర్ణం సాగు    చేసే  రైతులకు అందించే విందంగా ఆలోచి స్తుందని, ఈ నేపద్యం లోనే ప్రజాభిప్రాయ సేకరణ జరుగు తుందని అన్నారు. రైతును రాజు చేయాలనే ఉద్దేశ్యం తోనే ముందుకు ప్రభుత్వం  పోతుందని తెలిపారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. మాట్లాడుతూ   జీవనోపాధి కోసం గిరిజన రైతులకు ఆర్ ఓ ఎఫ్ ఆర్ పట్ట ఉన్నా వ్యవసాయ పొలాలకు  బోర్ వెల్స్ వేయడం త్వరలోనే జరుగుతుందని తెలిపారు.

జిల్లా లోని  ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో , సి హెచ్ సి ఆరోగ్య కేంద్రం లో , ఏరియా ఆసుపత్రి లో ఎలాంటి సమస్యలు ఉన్నాయి ఎలాంటి సదుపాయాలు కల్పించాలనే అంశాలపై పూర్తి వివరాలు తీసుకొని వాటిలో కొన్ని తక్షణమే పరిష్కరిస్తామని, మరి కొన్ని పరిష్కారం కోసం ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి వాటిని కూడా త్వరలోనే పరిష్కరిస్తామని తెలియజేశారు.

అనంతరం జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ బడే నాగాజ్యోతి,   భద్రాచలం శాసనసభ్యులకు,  జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్, జెడ్పీ సీఈవో, ఎం పి పి లకు సన్మానించారు.

ఈ జెడ్పీ సర్వసభ్య సమావేశంలో జెడ్పీ సీఈవో శ్రీనివాస్ కుమార్, జెడ్పిటిసిలు, ఎంపీపీలు, ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి అధికారి తన విధులను కట్టుదిట్టంగా నిర్వహించాలి...

జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు వి.రాం చందర్

ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల పరిహారం నిబంధనల ప్రకారం సకాలంలో అందించాలి

ప్రజా గొంతుక పెద్దపెల్లి :





జిల్లాలో ప్రభుత్వ అధికారులు తమ విధులను  కట్టుదిట్టంగా నిర్వహించాలని జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు వి.రాం చందర్ అన్నారు.

బుధవారం జాతీయ ఎస్సీ కమీషన్ సభ్యులు వి.రాంచందర్ సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ , డిసిపి ఎం.చేతన, జాతీయ ఎస్సీ కమీషన్ సంచాలకులు సునీల్ బాబు, రిసేర్చ్ అధికారి డి. వరప్రసాద్ లతో కలిసి జిల్లా అధికారులతో సమీక్షించారు. పెద్దపల్లి జిల్లాకు వచ్చిన జాతీయ ఎస్సీ కమీషన్ సభ్యులను అదనపు కలెక్టర్ సాదరంగా స్వాగతించారు. జిల్లాలో వివిధ శాఖల ద్వారా అమలు చేస్తున్న ప్రభుత్వ కార్యక్రమాల వివరాలను, విద్య, వైద్యం సంక్షేమ రంగంలో ఎస్సీ వర్గాల ప్రజలకు అందిస్తున్న సదుపాయాలను అదనపు కలెక్టర్ వివరించారు. గత మార్చి నెలలో జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు నిర్వహించిన సమావేశంలో జారీ చేసిన సూచనలు, పనుల పురోగతి వివరాలను, తమ శాఖ ద్వారా చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల వివరాలను ముఖ్య ప్రణాళిక అధికారి, జిల్లా సంక్షేమ అధికారి, ఈడి ఎస్సీ కార్పొరేషన్, ఎస్సీ సంక్షేమ శాఖ, విద్యా శాఖ, వైద్య ఆరోగ్య శాఖ,  పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్, పరిశ్రమల శాఖ, లీడ్ బ్యాంకు మేనేజర్ వివరించారు. ఎస్సీ కార్పోరేషన్ క్రింద వివిధ సంక్షేమ పథకాలకు రాష్ట్ర ప్రభుత్వం నుండి రావాల్సిన సబ్సిడీ నిధులపై రాష్ట్ర స్థాయి ప్రిన్సిపాల్ సెక్రటరీకి లేఖ రాయాలని అన్నారు. పెండింగ్ స్వయం ఉపాధి యూనిట్లు త్వరితగతిన గ్రౌండ్ అయ్యేలా చూడాలని, గత 4 సంవత్సరాలుగా కులాంతర వివాహాల ప్రోత్సాహకాల పెండింగ్ పై నివేదిక అందించాలని అన్నారు. చిన్న, మధ్య తరహా పరిశ్రమల స్థాపనకు పెండింగ్ లో ఉన్న ప్రోత్సాహకాలపై నివేదిక అందించాలని అన్నారు. 10వ తరగతి ఫలితాలలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించడంతో పాటు మంచి గ్రేడ్స్ వచ్చే విధంగా ప్రత్యేక కార్యాచరణ అమలు చేయాలని అన్నారు. ఔత్సాహికవేత్తలకు గ్యారెంటీ లేకుండా రుణాలు అందించాలనే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాలను బ్యాంకులు తూచ తప్పకుండా పాటించేలా చూడాలని అన్నారు. ప్రధాన మంత్రి ఉపాధి కల్పన, స్టాండప్ ఇండియా, ముద్రా రుణాలు వ్యాపారవేత్తలకు అందించాలని అన్నారు. ప్రభుత్వ నియామకాలలో రూల్ ఆఫ్ రిజర్వేషన్ ను కట్టుదిట్టంగా పాటించాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలోని శాఖల వారిగా బ్యాక్ లాగ్ పోస్టులు, కారుణ్య నియామకాలు, పదోన్నతుల పెండింగ్ వివరాలను అందించాలని అన్నారు.  ప్రైవేట్ రంగంలో కూడా యువతకు ఉపాధి లభించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు ఎస్సీలు హత్యకు గురి కాబడితే చట్టం ప్రకారం వారి కుటుంబానికి ప్రభుత్వ ఉద్యోగం, పెన్షన్, భూమి మంజూరు చేయాలని అన్నారు. గత 5సంవత్సరాలుగా ఎస్సీ హత్య కేసుల్లో అందించిన పరిహర వివరాలు అందించాలని, నెల రోజుల వ్యవధిలో పెండింగ్ పరిహారం, ఉద్యోగం పెన్షన్ మంజూరు చేయాలని అన్నారు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులను సకాలంలో పరిష్కరించాలని, అందించిన ఫిర్యాదులకు వెంటనే ఎఫ్.ఐ.ఆర్  నమోదు చేసి సంబంధిత నేరస్తులను అరెస్టు చేయాల్సి ఉంటుందని అన్నారు.అనంతరం పాత్రికేయులతో జాతీయ ఎస్సీ కమీషన్ సభ్యులు వి.రాం చందర్ మాట్లాడుతూ, గత 2 రోజులుగా ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలోని 4 జిల్లాలు పర్యటించి ఎస్సి, ఎస్టీలకు రావాల్సిన పథకాలు సరిగ్గా అమలు చేస్తున్నారా లేదా రివ్యూ నిర్వహించడం జరిగిందని అన్నారు. ఎస్సీ కులాంతర వివాహాల ప్రోత్సాహకాల గత 5 సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్నాయని, దీని పై కమిషన్ ప్రభుత్వంపై ఒత్తిడి పెట్టి 6 కోట్ల పైగా విడుదల అయ్యేలా చేశామని అన్నారు.  అన్యాయం జరిగిన  నిమ్న వర్గాల ప్రజలకు అండగా ఎస్సీ కమిషన్ ఉంటుందని, దీనిని ప్రజలంతా గమనించాలని ఆయన కోరారు. అనంతరం జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులను  జిల్లా అధికారులు, ఉద్యోగులు, వివిధ వర్గాల ప్రజలు ఘనంగా సన్మానించారు.

ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజన్ అధికారులు బి.గంగయ్య, హనుమా నాయక్, పెద్దపల్లి, గోదావరిఖని ఏ.సి.పిలు, జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జవహర్ మున్సిపాలిటీ పరిధిలో

# పలు అక్రమ నిర్మాణాలు కూల్చివేత




ప్రజాగొంతుక న్యూస్ జూలై 03, జవహర్ నగర్.

మేడ్చల్ జిల్లా, జవహర్ నగర్ మున్సిపాలిటీ పరిధిలో పలు అక్రమ కట్టడాలు, అక్రమ నిర్మాణాలను జవహర్ నగర్ మున్సిపల్ ఆర్ ఐ మున్సిపాలిటీ సిబ్బంది, పోలీసు సిబ్బందితో వెళ్లి కూల్చివేయడం జరిగింది, అలాగే ఆమె ఎవరైతే అక్రమ నిర్మాణాలు, అక్రమ కట్టడాలకు పాల్పడుతున్నారో  వారికి  అనుమతి  లేకుండా  కట్టకూడదని,  ఒకవేళ  ఎవరైనా  అక్రమ నిర్మాణాలుకు చేపడితే చట్టరీత్యా కూల్చివేయడం జరుగుతుందని హెచ్చరించారు.

# నామమాత్రపు మద్దతు ధరలను ప్రకటించి మరోసారి రైతులను మోసం చేసిన కేంద్ర ప్రభుత్వం

తెలంగాణ రైతు సంఘం ములుగు జిల్లా కార్యదర్శి ఎండి గఫూర్ పాషా.

ప్రజాగొంతుక న్యూస్ ప్రతినిధి: కె అనిల్ కుమార్, ములుగు.




ములుగు జులై 3 :  కనీస మద్దతు ధరల చట్టం చేయా లని, తెలంగాణ రైతు సంఘం ములుగు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ములుగు జిల్లా  కలెక్టర్ ఆఫీసులో కలెక్టర్ కార్యాలయంఅధికారి  ఏవో కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఎండి గఫూర్ పాషా మాట్లాడుతూ2024-25 సంవత్సరానికి 14 రకాల పంటల ఉత్పత్తుల మద్దతు ధరలను లెక్కల్లో పెంచుతూ కేంద్ర బిజెపి కూటమి ప్రభుత్వము చేసిన ప్రకటన మరోసారి రైతులను మోసం చేయడం జరిగిందని  వ్యవసాయ ఉత్పత్తుల ధరలను నిర్ణయించడంలోనే పెద్ద మోసం దాగి ఉందని ఉత్పత్తి ఖర్చులను తగ్గించి చూపి దానికి 50% కలిపి మద్దతు ధరలు నిర్ణయించి, రైతులకు మేలు చేస్తున్నామని ప్రకటించారు. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన ధరల మోసాన్ని తెలంగాణ రైతు సంఘం తీవ్రంగా ఖండిస్తుంది. ఏట రూ. 18. ల. కోట్ల వ్యవసాయ ఉత్పత్తులు జరుగుతుండగా, రైతుల అవసరాలకు రూ. 3.ల. కోట్లు మినహాయించినప్పటికీ మార్కెట్లకు రూ.15.ల. కొట్ల విలువ గల సరుకులు వస్తున్నాయి. వీటిలో మధ్య దళారులు, కార్పొరేట్ సంస్థలు రూ.4.ల. కోట్లు లూటీ చేసే విధంగా కేంద్ర ప్రభుత్వం ధరలను నిర్ణయిస్తుంది. ఉత్పత్తి ధరలను శాస్త్రీయంగా, వాస్తవ ఖర్చు ఆధారంగా నిర్ణయించి దానికి డాక్టర్ స్వామినాథన్ చెప్పినట్లు 50 శాతం జతపరిచి మద్దతు ధర నిర్వహించాలి. 50% కలుపుతున్నట్లు పదేపదే చెప్పుతున్న కేంద్రం ఉత్పత్తి ఖర్చును వాస్తవంగా 40 శాతం తగ్గించి నిర్ణయిస్తున్నారు. ధర నిర్ణయాక కమిషన్ నిర్ణ యించిన ఉత్పత్తి ఖర్చును పరిగణలోకి తీసుకోకుండా, గత మద్దతు ధరలపై 5,6 శాతం పెంచి కేంద్ర క్యాబినెట్ కమిటీ మద్దతు ధరలను ప్రకటించింది. ప్రధానమంత్రి నేతృత్వంలోని ఆర్థిక, వ్యవసాయ ,విదేశాంగ, వాణిజ్య, శాఖ మంత్రులతో పాటు 10 మంత్రుల క్యాబినెట్ కమిటీ మద్దతు ధరలను ఏటా ప్రకటిస్తుంది. గత దశాబ్దం కాలంగా మద్దతు ధరల నిర్ణయంలో ఈ విధానం రైతులను మోసగిస్తూనే వస్తుంది. ఒక దశలో స్వామినాథన్ సిఫారసులను అమలు చేయలేమని సుప్రీంకోర్టులో అఫిడవిట్ వేయడం జరిగింది. రెండోసారి 2019 పార్లమెంట్ ఎన్నికల ముందు స్వామినాథన్ సిఫారసులను అమలు చేస్తామని ప్రకటించారు. ఆ ప్రకటనను అభాసపాలు చేయడానికి అన్నట్లు, మద్దతు ధర నిర్ణయాన్ని అశాస్త్రీయంగా నిర్ణయిస్తున్నారు. ధాన్యం ఉత్పత్తి ఖర్చు క్వింటాలుకు రాష్ట్రాల నివేదిక ప్రకారం సగటున రూ. 2100 కాగా కేంద్ర ప్రభుత్వం రూ. 1533 గానే తక్కువగా లెక్కించింది అంటే ఉత్పత్తి ఖర్చు లెక్కించడంలోనే ధాన్యానికి రూ. 1567 తగ్గించారు. ఇలా తగ్గించడం వల్ల మద్దతు ధర రూ. 850 రూపాయలు తగ్గిపోతున్నది. ప్రభుత్వం వాస్తవ ఉత్పత్తి ఖర్చును పరిగణలోకి తీసుకుంటే ఇప్పుడు నిర్ణయించిన మద్దతు ధర రూ. 2300 కు రూ. 850లు జత చేసి మద్దతు ధరను రూ. 3150 లుగా నిర్ణయించాలి. అలాగే ప్రతి పంట మద్దతు ధరల నిర్ణయంలో కూడా ఇలాంటి మోసాలే జరుగుతున్నాయి పప్పుధాన్యాల ధరలను తక్కువ ధరలకు నిర్ణయించడం వల్ల వాటి ఉప ఉత్పత్తుల ద్వారా మధ్య దళారులు 100% లాభాలు సంపాది స్తున్నారు. వ్యవసాయ ఉత్పత్తులలో లాభాలు పెరగడంతో టాటా, బిర్లా, రిలయన్స్, అదాని,ఐటిసి , బేయర్, లాంటి సంస్థలు వ్యవసాయ వ్యాపారం లోకి వచ్చాయి. వేలకోట్ల లాభాలు అర్జిస్తున్నాయి. ప్రత్యక్షంగా, పరోక్షంగా రైతులకు పెట్టిన పెట్టుబడి రాకుండా మద్దతు ధర లు నిర్ణయించే విధంగా కేంద్ర ప్రభుత్వం పై ప్రభావితం చేస్తున్నాయి. ప్రస్తుతం నిర్ణయించిన ధరలు గత ధరలపై 5-6 శాతం మాత్రమే పెంచడం వలన రైతులకు గిట్టుబాటు కాదు. కేంద్ర ప్రభుత్వం పునరాలోచించి వ్యవసాయ ఉత్పత్తు ధరలను శాస్త్రీయంగా నిర్ణయించి వాటికి 50% కలిపి మద్దతు ధరలు  నిర్ణయించాలి. అయినప్పటికీ మధ్య దళారీలకు 30-40 శాతం లాభాలు ఉంటాయి. మద్దతు ధరల నిర్ణయం శాస్త్రీయంగా లేకపోవడం వల్ల అనేక మంది పేద రైతులు పెట్టుబడి రాక ఆత్మహత్యలుకు పాల్ప పడుతున్నారు. ప్రపంచంలో ఏ దేశంలో లేని విధంగా మన దేశంలో జరుగుతున్న ఆత్మహత్యల నివారణకు మద్దతు ధరలను శాస్త్రీయంగా నిర్ణయించాలి. సంయుక్త  కిసాన్ మోర్చా నాయకత్వాన 2023లో పార్లమెంటులో ప్రవేశపెట్టిన మద్దతు ధరల చట్టాన్ని వెంటనే ఆమోదించి పెరుగుతున్న వాస్తవ ఉత్పత్తి ఖర్చులకు తోడుగా మద్దతు ధరలను పెంచాలని రైతు సంఘం డిమాండ్ చేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు కొర్ర రాజు, రత్నం ప్రవీణ్, ఆగబోయిన పోతయ్య. వట్టం సమ్మయ్య.కలువల రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

# కనబడుటలేదుజి

ప్రజాగొంతుక//ప్రతినిధి//మహేశ్వరం//జులై 03 (చిక్కిరి శ్రీకాంత్)



రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం నాగిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన నడికుడ చంద్రయ్య. 60 సంవత్సరాలు 01-07-2024 సోమవారం రోజున ఉదయం ఇంట్లో నుండి బయటకి బయలుదేరాడు ఇంటికి తిరిగి రాకపోవడంతో బంధువుల అందర్నీ సంప్రదించడం జరిగింది వ్యక్తి ఇంట్లో నుండి బయలుదేరేటప్పుడు బ్లూ కలర్ టీ షర్టు ఉంది ఎక్కడైనా కనబడితే తెలియజేయగలరని విజ్ఞప్తి. తెలియజేసిన వాళ్లకి తగిన బహుమతి ఇవ్వబడును ఈ కింది నెంబర్లకు తెలుపగలరు 9000610573...9618879411

## బాసర ఐఐటీకి మోడల్ స్కూల్ విద్యార్థుల ఎంపిక



ప్రజా గొంతుక న్యూస్ రాయికల్

నిన్న ప్రకటించిన బాసర ఐఐటి రిజల్ట్స్ లో టీఎస్ మోడల్ స్కూల్ ఇటిక్యాల విద్యార్థులు సాయి రిషిత్ మరియు సిహెచ్ స్ఫూర్తి లు ఎంపికయ్యారు వీరిని ప్రిన్సిపల్ శ్రీధర్ మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అభినందించారు

## జూనియర్ లైన్ మెన్ పై పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు

ప్రజాగొంతుక న్యూస్ //భీమదేవరపల్లి

కాంగ్రెస్ అధినేత ఎంపీ రాహుల్ గాంధీపై సోషల్ మీడియాలో అనుచిత పోస్టులు పెట్టాడని విద్యుత్ ఉద్యోగిపై ములుకనూరు పోలీస్ స్టేషన్ లో ఎన్ ఎస్ యు ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి మాడుగుల చింటూ పిర్యాదు చేసారు. బుధవారం భీమదేవరపల్లి మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన విద్యుత్ ఉద్యోగి అందె శ్రీనివాస్ అనే వ్యక్తి, రాహుల్ గాంధీ ని కించపరిచే విధంగా వాట్సప్ స్టేటస్ పెట్టినట్లు తెలిపారు. కాంగ్రెస్ నాయకుల మనోభావాలు దెబ్బ తినే విధంగా వాట్సాప్ స్టేటస్ పెట్టిన శ్రీనివాస్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ముల్కనూర్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

## ఘనంగా కాంగ్రెస్ యువ నాయకుడి జన్మదిన వేడుకలు



పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు
ప్రజా గొంతుక /బచ్చన్నపేట మండలం

జనగామ జిల్లా , బచ్చన్నపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు, పట్టణ , యూత్ అధ్యక్షుడు పోచంపల్లి నాగరాజు జన్మదిన వేడుకలు కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి .ఈ సందర్భంగా పలువురు నాయకులు శాలువలతో సత్కరించి కేకు కట్ చేపించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా కిసాన్ కాంగ్రెస్ స్టేట్ కోనేటర్ నిడిగొండ శ్రీనివాస్ బాలకిషన్ గౌడ్ గిద్దల రమేష్ మహాత్మ చారి జిల్లా సందీప్ దయాకర్ రెడ్డి మాసాపేట రవీందర్ రెడ్డి, చెరుకూరి శ్రీనివాస్, అల్వాల ఎల్లయ్య ,జంగిటి నరేష్, మోహన్ రెడ్డి ,దిడిగా రమేష్,కర్రె నరేష్, హరికృష్ణ, జంగిటి సిద్ధులు,అఖిల్ మాల, సంజయ్, కంతం కరుణాకర్, అభి , బొట్టు గణేష్, పోచంపల్లి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు బ్యాగుల పంపిణీ

సామాజిక వేత్త అముర వేణు
ప్రజా గొంతుక /బచ్చన్నపేట మండలం



తను చదివిన పాఠశాలకు పుట్టిన ఊరికి ఏదోఒక విధంగా సహాయపడాలని సామాజిక వేత్త అముర వేణు బుధవారం రోజు తమ్మడపల్లి గ్రామంలోని తను చదివిన ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు బ్యాగులు పంపిణీ చేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ మున్ముందు కూడా ఇలాంటివి మంచి కార్యక్రమాలు మరెన్నో చేసి తనవంతు సహకారం అందిస్తామన్నారు.ఇందులో భాగంగా నూనెముంతల నిఖిత సానిక రాజు,పయ్యావుల రాజు, కడప రాజు , మేకల మహేష్ , ముక్క అరవింద్, మట్టి అశోక్ , పద్మ, అజయ్ కుమార్ , కొమ్ము శ్రీకాంత్ , గొలకొండ రవి, అఖిల్ అభి ,మోత్కూరి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ గా అదనపు బాధ్యతలు సంచిత్ గంగ్వార్

ప్రజా గొంతుక వనపర్తి జిల్లా



జులై 4వ తేదీ నుండి వనపర్తి జిల్లా కలెక్టర్ గా అదనపు బాధ్యతలు నిర్వహించనున్న అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్. వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి తన వ్యక్తిగత కారణాల వల్ల జులై 4వ తేదీ నుండి జులై 25 వరకు సెలవు పై వెలుచున్నందున వారి స్థానంలో అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ ను జిల్లా కలెక్టర్ గా పూర్తి బాధ్యతలను అప్పగిస్తూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి నేడు ఉత్తర్వులు జారి చేశారు. సెలవు అనంతరం తిరిగి ఆదర్శ్ సురభి వనపర్తి కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించనున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

## అంతర్జాతీయ ప్లాస్టిక్ నివారణ అరగట్టాలి

రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డి
ప్రజా గొంతుక వనపర్తి జిల్లా



వనపర్తి పట్టణంలో అంతర్జాతీయ ప్లాస్టిక్ నివారణ దినోత్సవం కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లెల చిన్నారెడ్డి ప్రేమ్ టైలర్ మన్నెం జిల్లెల చిన్నారెడ్డి ని మరియు కాంగ్రెస్ నాయకులను శాలువ తో ఘనంగా సత్కరించడం జరిగింది. వనపర్తి పట్టణంలో ప్రేమ్ టైలర్స్ మన్యం ఆధ్వర్యంలో అంతర్జాతీయ ప్లాస్టిక్ నివారణ దినోత్సవం కార్యక్రమం లో పాల్గొన్న రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డి మాట్లాడుతూ వినియోగదారులు ఎక్కువగా ప్లాస్టిక్ బ్యాగులు వాడుతున్నారు దానివల్ల పర్యావరణ కాలుష్యానికి కారణంఅవుతుంది.మనుషులు చనిపోయినప్పుడు శరీరం మట్టిలో కలిసిపోతుంది కానీ ప్లాస్టిక్ బ్యాగులు మట్టిలో కలిసిపోకుండా అలాగే ఉండిపోతున్నాయి.పశువులు ప్లాస్టిక్ సంచులను తిని అవి అరగక పశువులు చనిపోవడానికి కారణంఅవుతున్నాయి.కావున ప్లాస్టిక్ బ్యాగులను అరికట్టి చేతి సంచులను వాడుకలోకి తీసుకురావాలి.ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులురాజేంద్రప్రసాద్,కదిరే రాములు యాదవ్ ,కోట్ల రవి, నందిమల్ల యాదయ్య, బి కృష్ణ, పరశురాం,రాములు యాదవ్, దివాకర్, రోహిత్, గడ్డం వినోద్,ఆవులచంద్రశేఖర్,రణధీర్ రెడ్డి, సందీప్ రాము, విజయ్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

## మండల స్పెషల్ ఆఫీసర్ ను సన్మానించిన కాంగ్రెస్ నాయకులు



ప్రజా గొంతుక /బచ్చన్నపేట మండలం

బచ్చన్నపేట మండలం స్పెషల్ ఆఫీసర్గా బాధ్యతలు చేపట్టిన వినోద్ ను బచ్చన్నపేట కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో సత్కరించారు. ప్రజా పాలనలో ప్రజలకు ప్రజా పాలన అందించే విధంగా అధికారులు కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా కిసాన్ స్టేట్ కోఆర్డినేటర్ నిడిగొండ శ్రీనివాస్ నల్లగోని బాలకృష్ణ గౌడ్ ,జిల్లా సందీప్, మాసపేట రవీందర్ రెడ్డి, చిమ్ముల సుధాకర్ రెడ్డి ,గిద్దల రమేష్, కొండ హరికృష్ణ, మహాత్మాచారి ,జంగిటి నరేష్ కర్రె నరేష్ ,జంగిడి సిద్ధులు, కంటెం కరుణాకర్ ,అభి వర్మ, అందె సంజయ్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## యువత స్వయం ఉపాధితో వ్యాపారాల్లో రాణించాలి



మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి

ప్రజా గొంతుక,సూర్యాపేట : యువత స్వయం ఉపాధితో వ్యాపారాల్లో రాణించాలని మాజీ మంత్రి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్ చార్జీ రాంరెడ్డి దామోదర్ రెడ్డి అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని 15వ వార్డు కుడకుడ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన సిటి కేఫ్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురు చూడకుండా తాము ఉపాధి పొందుతూ మరో కొంత మందికి ఉపాధి కల్పించేలా వ్యాపారాల్లోకి రావాలన్నారు. వినియోగదారులకు ఉత్తమ సేవలు అందించి వారి మన్ననలు పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తంరెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్, రాష్ట్ర నాయకులు కొప్పుల వేణారెడ్డి, కౌన్సిలర్ ఎలిమినేటి అభినయ్, పట్టణ అధ్యక్షులు అంజద్ అలీ, నాయకులు బైరు నాగరాజు, తంగేళ్ళ కరుణాకర్ రెడ్డి, వెన్న మధుకర్ రెడ్డి, నిర్వహకులు పరశబోయిన అరుణ్ కుమార్, మన్నెం పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఐదేళ్లు ప్రజా సేవ చేయడం అదృష్టం గా భావిస్తున్నాం

పసల జ్యోతి విజయ్
వలిగొండ జులై 3 ప్రజా గొంతుక ప్రతినిధి

ఐదేళ్లు ప్రజా సేవ చేయడం అదృష్టం గా భావిస్తున్నా ఎంపీటీసీ పసల జ్యోతి విజయనంద్ మాట్లాడుతూ నన్ను ఎంపిటిసి చేసిన ఎంఎల్ఏ.కుంభం అనిల్ కుమార్ రెడ్డికి., కాంగ్రెస్ పార్టీ కి సర్పంచుల పరిధి ఓటర్లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారుఈ ఐదేళ్ల కాలంలో అభివృద్ధిలో మాకు సహకరించిన మండల పార్టీ నాయకులకు గ్రామ పార్టీ నాయకులకు ప్రభుత్వ అధికారులకు, మీడియా మిత్రులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు ఈ ఐదేళ్ల కాలంలో ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి నాయకత్వంలో గ్రామాలు మరియు అభివృద్ధిలో భాగస్వాములం కావడం జీవితంలో మాకు మరిచిపోలేని సంతృప్తినిచ్చింది

పదవులు ఉన్నా లేకున్నా మేము నిరంతరం ప్రజా సేవలో ఉంటాం అని అన్నారు

## ఎంపీటీసీ ఆనందం సేవలు మరువలేనివి

మండల ఎస్సి సెల్ అధ్యక్షులు నాగని ఆంజనేయులు



కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల): వికారాబాద్ జిల్లా కులకచర్ల మండల కేంద్రంలో ఎంపీటీసీ పదవి విరమణ సందర్భంగా ఎంపిటిసి చెలిమిళ్ల ఆనందం సేవలు మరువలేనివని మండల ఎస్సి సెల్ అధ్యక్షులు నాగని ఆంజనేయులు అన్నారు.ఆయనకు కులకచర్ల గ్రామస్తుల నుండి ఘనంగా సన్మానం చేయడం జరిగింది. ఈరోజు వీడ్కోలు సమావేశంలో గ్రామ పంచాయతీ సెక్రెటరీ శ్రీనివాస్ రెడ్డి, రజక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మోత్కూర్ వెంకటేష్, గ్రామ పెద్దలు యువజన సంఘం నాయకులు గ్రామపంచాయతీ సిబ్బంది మొదలగు వాళ్ళు పాల్గొనడం జరిగింది.

## ఎంపీటీసీలకు ఘనంగా వీడ్కోలు



ప్రజా గొంతుక /బచ్చన్నపేట మండలం

ఎంపీటీసీల ఆత్మీయ సన్మాన సభ ను బచ్చన్నపేట మండల కేంద్రంలోని ఎంపీపీ కార్యాలయంలో బుధవారం రోజున నిర్వహించారు. ముఖ్య అతిథిగా జనగామ నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా పలువురు ఎంపీటీసీలు మాట్లాడుతూ ఐదు ఏళ్లలో చేసిన అభివృద్ధి గురించి క్లుప్తంగా వివరించారు.పదవీ విరమణ తీసుకుంటున్నందుకు బాధగా ఉన్నా ఎల్లవేళలా ప్రజాసేవ చేయడానికి సిద్ధంగా ఉంటామని ,తెలిపి భావోద్వేగానికి గురయ్యారు. అనంతరం జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం లో ఎన్నికైన ఎంపీటీసీలను, జడ్పీటీసీలను, ఎంపీపీ లకు కృతజ్ఞతలు తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వం లో ఎన్నికై కార్యక్రమాలు చేపట్టి మండలాన్ని అభివృద్ధి బాటలో ఉంచినందుకు శుభాకాంక్షలు తెలిపారు. పార్టీలకతీతంగా తన సొంత ఆస్పత్రిలో ప్రజాసేవ చేస్తున్నామని, ప్రజలకు అందుబాటులో ఎల్లప్పుడూ ఉంటానని తెలియజేశారు. ఈ సందర్భంగా, జడ్పీ చైర్మన్ భాగ్యలక్ష్మి, తాసిల్దార్ విశాలాక్షి, ఎంపీడీవో రఘురామకృష్ణ, ఎంపీపీ నాగజ్యోతి కృష్ణంరాజు, వైస్ ఎంపీపీ కల్లూరి అనిల్ రెడ్డి, పలువురు ఎంపీటీసీలు ,పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా టౌన్ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ జన్మదిన వేడుకలు



పాల్గొన్న యువ నాయకుడు ఎద్దు హరీష్
ప్రజా గొంతుక /బచ్చన్నపేట మండలం

ఘనంగా టౌన్ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ జన్మదిన వేడుకలలో పాల్గొన్న బచ్చన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు ఎద్దు హరీష్ కుమార్ .బచన్నపేట టౌన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పోచంపల్లి నాగరాజ్ జన్మదిన వేడకలు బచ్చన్నపేట మండల కేంద్రంలో ఘనంగా జరిగాయి ఈ కార్యక్రమంలో బచ్చన్నపేట మండల యూత్ కాంగ్రెస్ నాయకుల,మ్యాక కనకయ్య ( జెమిని ) అఖిల్ మాల,కత్తుల భాస్కర్, నరేష్,రాహుల్,నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## మండల పరిషత్ ఆత్మీయ సత్కార కార్యక్రమాల్లో.. "మంత్రి పొన్నం"




కోహెడ/హుస్నాబాద్ జులై.03 (ప్రజా గొంతుక):-

మండల ప్రజా పరిషత్ సభ్యుల 5 సంవత్సరాల పదవీకాలం ముగుస్తుండడంతో హుస్నాబాద్ నియోజకవర్గంలోని, వివిధ మండలాల్లో జరిగిన ఆత్మీయ సత్కార కార్యక్రమాల్లో మంత్రి పొన్నం ప్రభాకర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు..హుస్నాబాద్ నియోజకవర్గంలోని, చిగురు మామిడి, సైదాపూర్, కోహెడ మండల కేంద్రాల్లోనీ మండల ప్రజా పరిషత్ కార్యాలయాల్లో ఏర్పాటు చేసిన ఆత్మీయ సన్మాన సభలో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడారు.. ప్రజా జీవితంలో ఎన్నికల వరకే రాజకీయాలు, అని ఎన్నికల తర్వాత అభివృద్ధి ప్రజా సమస్యల్లో భాగస్వామ్యం కావడమే రాజకీయ నాయకుడి లక్ష్యమని తెలిపారు. పదవి కాలం పూర్తి చేసుకున్న ఎంపిపి, జడ్పీటీసీ, ఎంపిటిసిలకు అభినందనలు,శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్ లో మరిన్ని పదవుల్లో ఎదగాలని కోరారు. రాజకీయాల్లో ఉండాలనుకునే వారు, నిత్యం ప్రజా సేవలో ప్రజాస్వామ్య పద్ధతిలో ఉండాలని సూచించారు. మాజీలు అయిన తరువాత కూడా గౌరవం దక్కేలా వ్యవహార శైలి ఉండాలనీ సూచించారు. రాజకీయాల్లో ఎవరు శాశ్వతం కాదని అవకాశం వచ్చినప్పుడు ఉపయోగించుకోవాలని సూచించారు. రాజకీయ జీవితంలో పూర్తి చేసిన పనులు చేయని పనులు ఉగాది పచ్చడి వలె తీపి, చెదులగా ఉండాలని తెలిపారు. రాజకీయాలకు అతీతంగా ప్రజల సమస్యలు పరిష్కరిద్దామని సూచించారు. తమది నియంతృత్వం ప్రభుత్వం కాదని, ప్రజా పాలన ద్వారా ప్రజా ప్రభుత్వాన్ని అందిస్తున్నామన్నారు. విద్యా, వైద్యం, వ్యవసాయంపైనే తన ప్రాధాన్యత ఉంటుందని పేర్కొన్నారు.తను ఎన్.ఎస్.యు.ఐ విద్యార్థి నాయకుడిగా ఎస్.ఆర్.ఆర్ కాలేజి అధ్యక్షుడిగా.. మార్క్ ఫెడ్ చైర్మన్ గా, సింగిల్ విండో చైర్మన్ గా, ఎంపిగా, ప్రస్తుతం ఎమ్మెల్యే- మంత్రిగా కింది స్థాయి నుండి వచ్చానని గ్రామాల్లో ఎలాంటి సమస్య ఉన్న తన దృష్టికి తీసుకురావాలని తెలిపారు. హుస్నాబాద్ నియోజకవర్గానికి రాష్ట్రంలో మీ ఎమ్మెల్యే ఎవరు అంటే పొన్నం ప్రభాకర్ అనే విధంగా గౌరవం పెంచుతామని తెలిపారు. నియోజకవర్గంలో గౌరవెల్లి ప్రాజెక్ట్ పూర్తిచేసి వ్యవసాయానికి నీళ్ళు అందించడమే తన లక్ష్యం అన్నారు. కాలువలకు జరుగుతున్న సర్వేలో రైతులు సహకరించాలని కోరారు. అటు ఆత్మీయ సత్కారంతో పాటు కోహెడ, చిగురుమామిడి మండలాల సర్వసభ్య సమావేశంలో పాల్గొని మండల అభివృద్ధి రోడ్లు,విద్యా, వైద్యం, వ్యవసాయం, విద్యుత్ తదితర అంశాలపై అధికారులను ఆరా తీశారు. చిగురుమామిడి మండలంలో జాతీయ చిహ్నం స్థూపాన్ని ఆవిష్కరించారు. వీటితో పాటు సైదాపూర్ మండల ప్రజా పరిషత్ కార్యక్రమంలో వన మహోత్సవంలో పాల్గొని అధికారులతో కలిసి మొక్కలు నాటారు.ఆత్మీయ సమావేశాల్లో కోహెడ, చిగురుమామిడి, సైదాపూర్ మండల ఎంపిపి లు, జడ్పీటిసి లు, ఎంపిటిసి లు వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

## ఓదెల మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు...



ఎమ్మెల్యే విజ్జన్న
ప్రజా గొంతుక ఓదెల :

ఓదెల మండలంలో పాలు గ్రామాలలో అభివృద్ధి శంకుస్థాపనలు బీమరిపల్లి

గ్రామంలో 5 లక్షల రూపాయల నిధులతో మినీ ఫంక్షన్ హాల్ నిర్మాణం భూమి పూజలు

శానగొండ గ్రామంలో చెరువు మత్తడీ శిదిలం కావడంతో చెరువు పునర్నిర్మానం కోసం పలు నిధులతో భూమి పూజ చేసి పనులు ప్రారంభించడం గుంపుల గ్రామంలో 5 లక్షల రూపాయల నిధులతో స్మశాన వాటిక మరియు అంతర్గత సి. సి రోడ్డు నిర్మాణం కోసం (సీడీపీ) 6 లక్షల రూపాయల నిధులతో శంకుస్థాపన చేయడం కోమిరా గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ. పెద్దమ్మ తల్లి బోనాల మహోత్సవం లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, మూల ప్రేమ్ సాగర్ రెడ్డి సింగిల్ విండో చైర్మన్ ఆళ్ల సుమన్ రెడ్డి నాయకులు మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షులు అంబాల కొమురయ్య కాల్వ శ్రీరాంపూర్ జడ్పిటిసి వంగల తిరుపతిరెడ్డి నాయకులు ఆకుల మహేందర్ బొంగోని శ్రీనివాస్ రాగిడి రవీందర్ రెడ్డి తిప్పారపు సంపతి అంకం రమేష్ గోలి లింగారెడ్డి బోడ కుంటి శంకర్ బోడ కుంటి చిన్నస్వామి మాజీ ఎంపిటిసి రమేష్ మొండయ్య తోపాటు కార్యకర్తలు మరియు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్

### నల్గొండ .డి. సి. యం. యస్.చైర్మన్ బోళ్ల వెంకట్ రెడ్డికి బొకే శాలువాతో సత్కరించిన ఉమ్మడి నల్గొండ జిల్లా క్రైస్తవ నాయకులు బిషప్ దుర్గం ప్రభాకర్‌లి



ప్రజా గొంతుక, సూర్యాపేట: జిల్లా కేంద్రం నందు జిల్లా పరిషత్ కార్యాలయంలో క్రైస్తవ నాయకులు మర్యాద పూర్వకంగా తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ ఉమ్మడి నల్గొండ జిల్లా డి. సి. యం. యస్. చైర్మన్ బోళ్ల వెంకట్ రెడ్డి కి ఉమ్మడి నల్గొండ జిల్లా క్రైస్తవ నాయకులు, పాస్టర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు బిషప్ దుర్గం ప్రభాకర్ క్రైస్తవులు మర్యాద పూర్వకంగా పూల బొకే, శాలువాతో సత్కారించి వారికీ హార్దిక శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమం లో నియోజకవర్గం అధ్యక్షులు రెవ డా జలగం జేమ్స్,యల్క ప్రభాకర్, పాల్వాయి కోర్నెలి,రెవ డా పంది మార్క్,ఎర్పుల క్రిస్టోఫర్, పీవీ బోయాజ్,కొండేటి లాజర్, మామిడి క్రిస్టోపర్ తదితరులు పాల్గొన్నారు

## మనిషి చేసే ప్రతి చర్యకి ప్రతిఫలం అనుభవించి తీరాలి : గరికపాటి




ప్రజా గొంతుక, సూర్యాపేట : ప్రతి మనిషి చేసే మంచి కర్మలకి మంచి ప్రతిఫలం, చెడు కర్మలకి చెడు ప్రతిఫలం అనుభవించి తీరాలని మహా సహస్ర అవధాని,పద్మశ్రీ అవార్డు గ్రహిత గరికపాటి నర్సింహారావు అన్నారు. బుధవారం రాత్రి జిల్లా కేంద్రం రవి ఫంక్షన్ హాల్ లో కర్మ సిద్ధాంతం పై అధ్యాత్మిక ప్రవచనాలను ఉద్దేశించి మాట్లాడారు.

కర్మ అంటే మానసికముగా గాని, శారీరకముగాగాని చేసింది. ఈ ప్రపంచములో ప్రతి జీవి జన్మించడానికి కారణము ఆ జీవి అంతకు ముందు చేసిన కర్మ ఫలాలే. చెడు కర్మకి ఫలితము పాపం, పాపానికి దుఃఖము, మంచి కర్మకి ఫలితము పుణ్యము. పుణ్యానికి సుఖము అనుభవించాలి. వాటిని అనుభవించడానికే ప్రతి జీవి జన్మని తీసుకుంటుంది. ఇది హిందూ సనాతన ధర్మము చెప్పే కర్మ సిద్ధాంతము.దీని ప్రకారము పుట్టడానికి మునుపు ఆ జీవి కొంత కర్మ చేసుండొచ్చు, ఆ కర్మఫలం అతను ఆ జన్మలో అనుభవించకపోతే దాన్ని అనుభవించడానికి మళ్ళీ జన్మిస్తాడు. ఆ కర్మ ఇంకా మిగిలి ఉంటే దాన్ని అనుభవించడానికి ఈ జన్మ లాగే మరో జన్మని తీసుకోవచ్చు. గత జన్మ లాగే ఈ జన్మలో కూడా మరి కాస్త కర్మని చేసి అనుభవించాల్సిన కర్మని పెంచుకోవచ్చు.భగవంతుడే వారి చేత చేయించాడని వారి నమ్మకం.విధిరాత నే వారు కర్మగా భావిస్తారు. మనుషులు మంచి, చెడులలో దేన్ని ఎంచుకోవాలో వారికే వదిలారు, కాని వాటి ప్రతి ఫలాలు అనుభవించేలా చేయడం భగవంతుని ఆధీనంలో ఉంటుంది.మనిషి ఆధీనంలో కర్మ, భగవంతుని ఆధీనంలో కర్మ ఫలం ఉంటాయి.ఎవరు చేసిన పాపం,పుణ్యం వారు ఒంటరిగా, స్వంతముగా అనుభవించాలి. ఎందుకంటే వారి పాప పుణ్యాలు వారికి మాత్రమే పరిమితము. తల్లి తండ్రులు చేసిన పాపం పిల్లలకు సంక్రమిస్తుందనడంలో నిజం లేదు.అందుకే ధార్మికులు వీటిని వదిలి జీవించుటకు ఉత్తమ జీవనగతిగా పేర్కొంటారు.ఈ కార్యక్రమంలో పట్టణ ప్రముఖులు, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘన సన్మానాలు




ప్రజా గొంతుక /బచ్చన్నపేట మండలం

బచ్చన్నపేట మండల కేంద్రంలో ఎంపిటిసి లకు కాంగ్రెస్ పార్టీ నాయకుల అధ్యరంలో ఘన సన్మానాలు జరిగాయి. ఈ సందర్భంగా మండలంలోని ఎంపిటిసి లు,కోఆప్షన్ నెంబర్లకు కాంగ్రెస్ పార్టీ బచ్చన్నపేట మండల అధ్యక్షుడు నూకల బాల్రెడ్డి ఆధ్వర్యంలో పలువురు ఎంపీటీసీలకు శాలువలతో సన్మానాలు చేశారు. ఈ సందర్భంగా స్టేట్ కోఆర్డినేటర్ నిడిగొండ శ్రీనివాస్, బాలకిషన్ గౌడ్ , జంగిటి విద్యనాథ్, దయాకర్ రెడ్డి , మహాత్మ చారి, చెరుకురి శ్రీనివాస్, జ్యోతి భాస్కర్ , ఎద్దు హరీష్, నీల రమేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## అపరమేధావి గుగ్గిళ్ళ దివ్యమూర్తికి గౌరవ డాక్టరేట్



ప్రజా గొంతుక ప్రతినిధి /ఖమ్మం

ఖమ్మంజిల్లా నేలకొండపల్లి మండలం కొత్తకొత్తూరు గ్రామానికి చెందిన అపర మేధావి గుగ్గిళ్ళ దివ్యమూర్తికి గౌరవ డాక్టరేట్ పట్టా లభించింది. ఇంటర్నేషనల్ గ్రాడ్యుయేట్ స్కూల్ ఆఫ్ తియోలజీ యూనివర్సిటీ వారు ఈ గౌరవ డాక్టరేట్ ను అందజేశారు. విజయవాడలోని గాంధీనగర్ లో గల శ్రీపాద హెూటల్లో యూనివర్సిటీ డైరెక్టర్ బ్రదర్ సాల్మన్ రాజ్ చేతుల మీదుగా గౌరవ డాక్టరేట్ ను గుగ్గిళ్ళ దివ్యమూర్తి అందుకున్నారు. ఈ డాక్టరేట్ను ఫిలాసఫీ రంగంలో ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా దివ్యమూర్తి మాట్లాడుతూ గౌరవ డాక్టరేట్ రావడం తనకు సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చాన్సులర డాక్టర్. అనీష్, రిజిస్ట్రారు డాక్టర్. రాజన్ గోపాలం, సరోజ సల్మాన్ రాజు, విద్యావేత్తలు, ప్రొఫెసర్లు, ప్రిన్సిపల్స్, రబ్బాని, యూసుఫ్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా క్రైస్తవ దినోత్సవం

### జిల్లా పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బిషప్ దుర్గం ప్రభాకర్



ప్రజా గొంతుక, సూర్యాపేట: పట్టణ కేంద్రం ఎల్- షడ్డాయి

చర్చ్ తాళ్లగడ్డ,వద్ద సూర్యాపేట పట్టణ పాస్టర్స్ పెలోషిఫ్ అధ్యక్షులు రెవ. ఇంజమూరి గాబ్రియేల్, ప్రధాన కార్యదర్శి రెవ. లాకు నాయక్ దారావత్,ఆధ్వర్యంలో ఘనంగా భారతీయ క్రైస్తవ దినోత్సవం వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సూర్యాపేట జిల్లా పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బిషప్ దుర్గం ప్రభాకర్ కేక్ కట్ చేసి స్విట్స్ పంచిపెట్టారు. ఈ సందర్భంగా భారత దేశప్రజలందరికి భారతీయ క్రైస్తవ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.యశు భక్తి దివస్ అనేది క్రీ"శకం.52 లో అపొస్తలలు సెయింట్ థామస్ ద్వారా భారతదేశానికి యేసు క్రీస్తూ సందేశాన్ని తీసుకురాబడినదని జులై 3 న జరుపుకునే వార్షిక దినోత్సవం.ఈసంస్మరణదినం దాదాపు2,000సంవత్సరాల సుసంపన్నమైన క్రైస్తవ చరిత్ర మరియు భారతదేశ సంస్కృతికి, సమాజానికి దేశ నిర్మాణానికి క్రైస్తవ విశ్వాసం అందించిన సహకారాన్ని గుర్తు చేస్తుందనీ యేసు యొక్క మిగిలిన పదకొండు మంది అపొస్తులులలో ప్రతి ఒక్కరు క్రీస్తు ఆరోహణ తర్వాత తెలిసిన ప్రపంచంలోని వివిధ ప్రాంతాలకు వెళ్లి యేసు క్రీస్తూ (జీసస్) గురించి యూదు ప్రవాసులకు చెప్పడానికింటిని ఎంచుకున్నారని చారిత్రక రికార్డులు సూచిస్తున్నాయనీ అన్నారు.అపోస్తులు సెయింట్ థామస్ కొన్ని సంవత్సరాల తరువాత క్రీ.శకం.52 లో, థామస్ అరేబియా ద్వీపకల్పంలోని ఓడరేవులలో ఒకదాని నుండి ముజిరిస్‌కు ప్రయాణించే వ్యాపారి పడవపై ప్రయాణించాడు. ముజిరిస్ భారతదేశ పశ్చిమ తీరంలో చేరరాజ్యంలో ఒక ప్రధాన నౌకాశ్రయంగా ఉండేది.ఇది ఆధునిక భారతదేశంలోని కేరళ రాష్ట్రంలో ఉంది. క్రీ.శకం 1వ శతాబ్దంలో ఈ ప్రాంతాన్ని తమిళగం అని పిలిచేవారు.ఈ ప్రాంతం అంతటా ఉన్న యూదులు వ్యాపారులకు సువార్త ప్రకటించడమే కాకుండా, థామస్ తమిళనాడు అంతటా స్థానిక ప్రజలలో గొప్ప అనుచరులను సంపాదించుకున్నాడు. అతను ఇక్కడ స్థానిక ద్రావిడ ప్రజలలో అనేక అనుచరుల ఏడు సంఘాలను స్థాపించాడు.కొన్ని సంవత్సరాల తరువాత, థామస్ భారతదేశ తూర్పు తీరానికి చేరుకున్నాడు.అక్కడ కూడా, అతను పెద్ద సంఖ్యలో అనుచరుల సంఘాలను స్థాపించాడు, సేయింట్ థామస్ చివరకు క్రీ. శకం.72 లో భారతదేశంలోని ఆధునిక నగరమైన మద్రాస్ సమీపంలో సెయింట్ థామస్ మౌంట్ అని పిలువబడే ప్రదేశంలో హతసాక్షి అయ్యాడు. అతని మృతదేహాన్ని మైలాపూర్ అనే ప్రదేశంలో కొన్ని మైళ్ల దూరంలో ఉన్న చర్చిలో ఖననం చేశారు. ఈ కార్యక్రమంలో గౌరవ సలహాదారులు బ్రదర్ జాటోత్ డేవిడ్ రాజు,రెవ. బొక్క ఏలీయా రాజు,పాస్టర్ రాజా బాబు,పాస్టర్ పాల్వాయి కోర్నెలి,సూర్యాపేట నియోజకవర్గ అధ్యక్షులు, రెవ. డా.జలగం జేమ్స్, నియోజకవర్గం వర్కింగ్ ప్రెసిడెంట్ బ్రదర్ బొజ్జ ప్రశాంత్ కుమార్, పెన్ పహాడ్ మండలం అధ్యక్షులు రెవ. డా. డి. జాన్ ప్రకాష్,చివ్వేంల అధ్యక్షులు రెవ. గుగులోత్ బాలాజీ నాయక్ చివ్వేంల మండల అధ్యక్షులు,సూర్యాపేట రూరల్ అధ్యక్షులు రెవ యల్క ప్రభాకర్,రూరల్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎర్పుల క్రిష్టఫర్, పాస్టర్ వి. పిలిప్పు,పాస్టర్ నిమ్మనగోటి జీవరత్నం,కొండేటి లాజర్, బ్రదర్ సి. హెచ్ బాబు రావు,పాస్టర్ మామిడి క్రిష్టఫర్, పాస్టర్ వి.విజయ రాజు,పాస్టర్ రెడ్డి పల్లి ప్రేమ్ సాగర్ తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ పథకాలు ప్రతి గడపకు అందాలి.



సమిష్టి కృషితో  అభివృద్ధి.
జడ్పి చైర్ పర్సన్ గుజ్జా దీపికా యుగంధర్.
పదవి కాలం ముగియనుండటంతో
ఘనంగా సన్మానించిన జిల్లా కలెక్టర్, శాసన సభ్యులు మందుల సామేలు.

ప్రజా గొంతుక, సూర్యాపేట: ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందాలని అధికారులు, ప్రజా ప్రతినిధులు సమిష్టిగా ప్రత్యేక కృషి చేయాలని జెడ్పి చైర్ పర్సన్ గుజ్జా దీపికా యుగంధర్ అన్నారు. బుధవారం జెడ్.పి కార్యాలయంలో ఏర్పాటు చేసిన సర్వసభ్య సమావేశంలో తుంగతుర్తి శాసన సభ్యులు మందుల సామేలు తో కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జూన్ 4 తో పదవి కాలం ముగియనుండడంతో జిల్లాలో జెడ్పి నిధులతో ద్వారా చేపట్టిన పలు పథకాలు, కార్యక్రమాలు ఈ సందర్భంగా వివరించారు. సమావేశంలో భాగంగా తుంగతుర్తి శాసన సభ్యులు మందుల సామేలు మాట్లాడుతూ ప్రభుత్వం విద్య, వైద్యం, వ్యవసాయం, నీటి పారుదల రంగాల పై ప్రత్యేక దృష్టి సారించిందని, ప్రభుత్వ పథకాలు చివరి గ్రామానికి అందాలని అధికారులు ఆదిశగా ప్రజా ప్రతినిధులు తో కలసి సమిష్టిగా కృషి చేయాలని అన్నారు. పల్లెలు దేశానికి పట్టుకొమ్మలని అభివృదే లక్ష్యంగా మహాత్మా గాంధీ కన్న కలలు సహకారం చేయాలని అన్నారు. ప్రభుత్వం త్వరలో పాఠశాలలో ఉపాధ్యాయులను భర్తీ చేయనున్నట్లు అలాగే ప్రతి పాఠశాలలో విద్యాబోధన మెరుగుగా సాగేందుకు అన్ని మౌలిక వసతులు కల్పించడం జరుతుందని, 1994 నుంచి పేద పిల్లలకు విద్యాబోధనలో అండగా నిలుస్తూ హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ లో అవకాశాలు కల్పించడం జరిగిందని ఈ సందర్భంగా తెలిపారు. జిల్లా వ్యవసాయ రంగంలో గణనీయ ప్రగతి లో నిలుస్తుందని వ్యవసాయ, అనుబంధ శాఖల అధికారులు పంటసాగు విధివిధానాలపై రైతులకు అందుబాటులో ఉంటూ సూచనలు, సలహాలు అందించాలని అలాగే వర్షాలు పడుచున్నందున జ్వరాలు, ఇతర వ్యాధులు ప్రభలకుండ మెరుగైన వైద్య సేవాలందాలని సూచించారు.

సమావేశంలో నేరేడు చర్ల జడ్పీటీసీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం దిర్శించర్ల నుండి నేరేడు చర్లకు మార్చాలని, వైద్యులు, సిబ్బందిని కూడా నియమించాలని కోరారు. అలాగే హుజూర్ నగర్ లింగగిరి పిహెచ్ సీ లో సిబ్బంది గొడవలు ఉన్నందున తనిఖీ చేపట్టి మార్చాలని, ఎంపీపీ సబ్ సెంటర్స్ పనులు పూర్తి చేసి చెల్లింపులు చేయాలని తెలపగా లింగ గిరి లో సిబ్బందిని నియమించడం జరిగిందని వైద్యాధికారి వివరించారు. తుంగతుర్తి జడ్పీటీసీ మా ప్రాంతంలో ఆర్.ఎం.పి లు వైద్యానికి మించి వైద్యం అందిస్తున్నారని ప్రజలకు ఇబ్బందులు కలుగుతున్నాయని అలాగే జడ్పీటీసీ పెన్ పహాడ్ అనంతరం పిహెచ్ సీలో సిబ్బందిని నియమించాలని అలాగే ఎంపీపీ అనంతగిరి సబ్ సెంటర్స్ నిర్మాణ పనులు చెల్లింపులు చేయాలని, పాలకీడు ఎంపీపీ పిహెచ్ సీ మంజూరు చేసారని వైద్యులు, సిబ్బందిని నియమించాలని కోరారు. అలాగే అర్వపల్లి జడ్పీటీసీ అర్వపల్లి దేవస్థానం దేవాలయ భూమిలో వైన్స్ షాప్స్ పెట్టి వచ్చే భక్తులకు ఇబ్బంది కలుగుతుందని చర్యలు తీసుకోవాలని కోరారు. జడ్పీటీసీ సూర్యాపేట కసరాబాద్ లో సబ్ సెంటర్ స్లాబ్ చేపట్టాలని తెలిపారు. జెడ్పి వైస్ చైర్మన్ గోపగాని వెంకట నారాయణ మాట్లాడుతూ రైతులకు , గృహాలకు సరిపడ విద్యుత్ అందడం లేదని నాణ్యమైన విద్యుత్ అందాలని తెలిపారు. అర్వపల్లి జడ్పీటీసీ గృహలక్ష్మి పథకం ద్వారా 200 యూనిట్ల వినియోగంపై ప్రజలకు సరైన అవగాహన లేదని తప్పక విద్యుత్ శాఖ అధికారులు అవగాహన కల్పించాలని జడ్పీటీసీ హుజూర్ నగర్ ప్రజాపాలన లో చేసుకున్న దరఖాస్తులలో కొందరికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందడం లేదని పరిశీల చేయాలని కోరారు.

సమావేశంలో భాగంగా జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ మాట్లాడుతూ జిల్లా అభివృద్ధికి అధికారులు, ప్రజా ప్రతినిధులు సమిష్టి కృషితో అభివృద్ధి సాధ్యమని అన్నారు. రేపటితో సభ్యులు చేపట్టిన పదవి కాలం ముగియడంతో జిల్లా అభివృద్ధికి తమ వంతు కృషి చేసిన జడ్పీటీసీ లు, ఎంపీపీ లకు అభినందనలు తెలిపారు. సర్వ సభ్య సమావేశంలో ఎంపీపీ లు, జడ్పీటీసీ లు లేవనెత్తిన ప్రతి అంశాలను సంబంధిత శాఖల వారీగా సమీక్షించి తదుపరి చర్యలు తీసుకోవడం జరుగుతుందని ప్రజా ప్రతినిధులకు వివరించారు.

తదుపరి జెడ్పి చైర్ పర్సన్ గుజ్జ దీపికా యుగంధర్ ను తుంగతుర్తి శాసన సభ్యులు మందుల సామేలు, జిల్లా కలెక్టర్ పుష్పగుచ్ఛాలు అందచేసి ఘనంగా సన్మానించారు.ఈ సమావేశంలో జెడ్.పి వైస్ చైర్మన్ గోపగాని వెంకట నారాయణ గౌడ్, సి.ఈ. ఓ అప్పారావు, పి.డి. మధుసూదన్ రాజు, విద్యుత్ శాఖ ఎస్.సి పాల్ రాజ్, మిషన్ భగీరథ ఎస్.సి. వెంకటేశ్వర్లు, జిల్లా అధికారులు, జడ్పీటీసీ లు, ఎంపీపీ లు తదితరులు పాల్గొన్నారు

